RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా నిజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:61 WEDNESDAY,JULY 29,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :61 బుధవారం, జూలై 29, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# హైడ్రాపై వెనుకంజ వేసే ప్రసక్తే లేదు..

## హైకోర్టు ఆదేశాలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన ఇదే...

### హైకోర్టు తీర్పు సమీక్షిస్తా.. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సీఎం కీలక ప్రకటన



తెలంగాణ పత్రిక ప్రతినిధి :హైడ్రా వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, నాలాల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా విషయంలో వెనుకంజ వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. హైకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించిన తర్వాత తదుపరి కార్యాచరణపై స్పందిస్తామని తెలిపారు. హైడ్రా విషయంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై మిగతా12లో



## శివరాజ్ సింగ్ చౌహాన్ తో రేవంత్ రెడ్డి భేటీ..

### 11.56 లక్షల ఇళ్లను కేటాయించాలని విన్నపం

**గత ప్రభుత్వ హయాంలో గృహనిర్మాణ రంగం నిర్లక్ష్యానికి గురైందని కేంద్ర మంత్రికి తెలిపిన రేవంత్**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఉపాధి హామీ జాబితాలో చేర్చాలని విన్నపం**

**గ్రామీణ కుటుంబాలను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలన్న సీఎం**

తెలంగాణ పత్రిక : ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలక గ్రామీణాభివృద్ధి అంశాలు, గృహ నిర్మాణం, ఉపాధి హామీ పథకాల విస్తరణపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గ్రామీణ గృహనిర్మాణ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని మిగతా2లో



## తాడిచర్ల-2 ప్రాజెక్టును వేగవంతం చేయండి..

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో తెలంగాణ మంత్రి వివేక్, ఎంపీ వంశీ భేటీ
- తాడిచర్ల-2 కోల్ బ్లాక్ ప్రాజెక్టుపై ప్రధానంగా చర్చ
- స్థానిక యువతకు 1000 ఉద్యోగాలు కల్పించాలని వినతి

2

## తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే

-తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం అవుతోందన్న రాంచందర్ రావు 2

-చదువుకున్న యువత పార్టీలో చేరుతున్నారని వెల్లడి

-సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వ్యాఖ్య



12

## నేరెళ్ల బాధితులకు క్షమాపణ చెప్పిన 'తెలంగాణ రక్షణ సేన' అధినేత్రి కవిత

**హామీలను గాలికి వదిలేశారు**

## తెలంగాణ టీవీ అవార్డులకు పీవీ పేరు?



తెలంగాణ పత్రిక : తెలంగాణలో టెలివిజన్ రంగానికి ప్రత్యేక గుర్తింపు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బుల్లితెర కళాకారులు, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించేలా టెలివిజన్ అవార్డులను ప్రవేశపెట్టే ప్రక్రియ వేగవంతమైంది. ఈ అవార్డులకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టే అంశాన్ని మిగతా2లో

**తెలంగాణ టీవీ అవార్డులపై ప్రభుత్వం కసరత్తు**

**అవార్డులకు పీవీ పేరు పరిశీలన**

**సీఎం రేవంత్‌తో చర్చించి తుది నిర్ణయం**

**లోగో, కేటగిరీలపై సమీక్ష**

**పారదర్శక ఎంపికకు మంత్రి ఆదేశాలు**

**బుల్లితెర వర్గాల్లో హర్షం**



2

## బ్లాక్‌మెయిల్ కోసమే హైడ్రా

- హైడ్రా కమిషనర్ గా ఏవీ రంగనాథ్ ను తొలగించాలన్న హైకోర్టు
- హైకోర్టు ఆదేశాలు రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు అన్న కేటీఆర్
- హైడ్రా పేరుతో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపణ

## బీఆర్ఎస్ పాలనపై కవిత క్షమాపణలు స్వాగతిస్తున్నాం



తెలంగాణ పత్రిక : బీఆర్ఎస్ పాలనపై టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత క్షమాపణలు చెప్పడాన్ని స్వాగతిస్తు న్నామని పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గత పాలకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయాలని కవితకు ఆయన స్పష్టం చేశారు. మంగళ వారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాడారు. బీఆర్ఎస్ నేతలు డబుల్ 420 అని మిగతా2లో


## RBI ఇక మార్కెట్లో కొత్త నోట్లు




తెలంగాణ పత్రిక ప్రతినిధి:పాలిమర్ నోట్ల ప్రవేశం డిజిటల్ చెల్లింపులపై ఏదైనా ప్రభావం చూపుతుందా లేదా అని చెప్పడం తొందరపాటు అవుతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. ఈ నోట్లు క్రమం తప్పకుండా చలామణిలోకి వచ్చిన తర్వాతే దీనిపై సరైన అంచనా వేయడం సాధ్యమవుతుంది. నగదు, డిజిటల్ చెల్లింపులు ఒకదానికొకటి పూరకంగా ఉంటాయని, భవిష్యత్తులోనూ మిగతా12లో

## హైదరాబాద్‌లో భారీ వర్షం..

**వాతావరణ శాఖ బిగ్ అలర్ట్**



తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. గ్రేటర్ పరిధిలో సాయంత్రం నుంచి నాన్‌స్టాప్‌గా వర్షం కురిసింది. పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ సహా.. పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచింది. హైదరాబాద్ 2లో




## రైతులకు సోలార్ పంపుల వరం

**భారీ సబ్సిడీ! ఎలా దరఖాస్తు చేసుకోవాలి**

తెలంగాణ పత్రిక ప్రతినిధి: వ్యవసాయ రంగంలో నీటిపారుదల అత్యంత కీలకమైన అంశం. పంటలకు సరైన సమయంలో నీరు అందించేందుకు విద్యుత్ అవసరం కాగా, తరచూ విద్యుత్ కోతలు రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు సోలార్ పంపులను ప్రోత్సహిస్తోంది. ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ (ప్రీ-ఖఖూఖవీ) పథకం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో సౌరశక్తి ఆధారిత నీటిపారుదల సదుపాయాలను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పిస్తోంది వ్యవసాయ రంగంలో నీటిపారుదల అత్యంత కీలకమైన అంశం. పంటలకు సరైన సమయంలో నీరు అందించేందుకు విద్యుత్ అవసరం కాగా, మిగతా2లో

# శివరాజ్ సింగ్ చౌహాన్ తో రేవంత్ రెడ్డి భేటీ..

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలక గ్రామీణాభివృద్ధి అంశాలు, గృహ నిర్మాణం, ఉపాధి హామీ పథకాల విస్తరణపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గ్రామీణ గృహనిర్మాణ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి రేవంత్ వివరించారు. ఈసారి నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు 'ప్రధాని ఆవాస్ యోజన – గ్రామీణ్' (PMAY-G) 2.0 కింద తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లను కేటాయించాలని కోరారు. అదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఉపాధి హామీ (VB-G RAM-G) జాబితాలో చేర్చి, దానిద్వారా లబ్ధిదారులకు 90 రోజుల పాటు పని కల్పించి ఆర్థిక భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు, ఎల్‌నినో ప్రతికూల పరిస్థితుల వల్ల దెబ్బతింటున్న గ్రామీణ కుటుంబాలను, రైతులను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకం పరిధిని విస్తరించాలని రేవంత్ రెడ్డి కోరారు. కూరగాయల పందిళ్లు, పశుగ్రాస ప్లాట్ల పెంపకం, మల్బరీ తోటలు, పట్టు పురుగుల పెంపక షెడ్ల నిర్మాణాలతో పాటు భూముల అభివృద్ధి, నీటి సంరక్షణ పనులను ఈ పథకం కింద అనుమతించాలని కోరారు. అలాగే ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న వ్యవసాయ భూముల పునరుద్ధరణ పనులను కూడా ఇందులో చేర్చి, రైతాంగానికి, గ్రామీణ ఉపాధి రంగానికి కేంద్రం తగిన సహాయసహకారాలు అందించాలని విన్నవించారు.

# తెలంగాణ టీవీ అవార్డులకు పీవీ పేరు?

తెలంగాణలో టెలివిజన్ రంగానికి ప్రత్యేక గుర్తింపు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బుల్లితెర కళాకారులు, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించేలా టెలివిజన్ అవార్డులను ప్రవేశపెట్టే ప్రక్రియ వేగవంతమైంది. ఈ అవార్డులకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. టెలివిజన్ అవార్డు కమిటీ ప్రతినిధులతో మంత్రి సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అవార్డుల లోగో, కేటగిరీలు, పేరుపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ సంస్కృతి, ఆత్మను ప్రతిబింబించేలా లోగో, పేరు ఉండాలని మంత్రి సూచించారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరును అవార్డులకు పెట్టే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అవార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. అందుకు అవసరమైన సమగ్ర మార్గదర్శకాలను త్వరగా సిద్ధం చేయాలని టెలివిజన్ అవార్డు కమిటీ సభ్యులకు ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయంపై బుల్లితెర రంగానికి చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతులకు సోలార్ పంపుల వరం..

వ్యవసాయ రంగంలో నీటిపారుదల అత్యంత కీలకమైన అంశం. పంటలకు సరైన సమయంలో నీరు అందించేందుకు విద్యుత్ అవసరం కాగా, తరచూ విద్యుత్ కోతలు రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు సోలార్ పంపులను ప్రోత్సహిస్తోంది. ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ (ాపీ-ఖఖూఖవీ) పథకం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో సౌరశక్తి ఆధారిత నీటిపారుదల సదుపాయాలను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పిస్తోంది వ్యవసాయ రంగంలో నీటిపారుదల అత్యంత కీలకమైన అంశం. పంటలకు సరైన సమయంలో నీరు అందించేందుకు విద్యుత్ అవసరం కాగా, తరచూ విద్యుత్ కోతలు రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు సోలార్ పంపులను ప్రోత్సహిస్తోంది. ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ (ాపీ-ఖఖూఖవీ) పథకం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో సౌరశక్తి ఆధారిత నీటిపారుదల సదుపాయాలను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పిస్తోంది ఈ పథకం కింద సోలార్ పంపుల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి భారీగా ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. రైతులకు సాధారణంగా 60 శాతం వరకు సబ్సిడీ లభిస్తుంది. అదనంగా 30 శాతం వరకు తక్కువ వడ్డీతో బ్యాంకు రుణ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దీంతో రైతులు తమ సొంతంగా కేవలం 10 శాతం వరకు మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుంది. కొన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక నిబంధనల ప్రకారం చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం వరకు సబ్సిడీ కూడా అందిస్తున్నారు. ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో సోలార్ పంపులపై ప్రత్యేక ప్రోత్సాహకాలు అమలు చేస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాలు, కొండ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం మరింత ఎక్కువ ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. దీని ద్వారా రైతుల విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు, నిరంతర నీటి సరఫరా సాధ్యమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**సోలార్ పంపు ఖర్చు ఎంత?**

సోలార్ పంపు ధర దాని సామర్థ్యం (హెచ్‌పీ) ఆధారంగా మారుతుంది. సాధారణంగా 3 హెచ్‌పీ సోలార్ పంపు మార్కెట్ ధర సుమారు రూ. 1.5 లక్షల నుంచి రూ. 1.8 లక్షల వరకు ఉంటుంది. అయితే ప్రభుత్వ సబ్సిడీ తర్వాత రైతులు దీన్ని సుమారు రూ.40 వేల నుంచి రూ.45 వేల వరకు పొందే అవకాశం ఉంటుంది. 5 హెచ్‌పీ సోలార్ పంపు అసలు ధర రూ.3 లక్షలకు పైగా ఉండవచ్చు. సబ్సిడీ పొందిన తర్వాత రైతులపై పడే భారం సుమారు రూ. 60 వేల నుంచి రూ. 65 వేల వరకు తగ్గుతుంది. ఇక పెద్ద వ్యవసాయ భూములకు ఉపయోగించే 7.5 హెచ్‌పీ నుంచి 10 హెచ్‌పీ సామర్థ్యం గల సోలార్ పంపుల ధర సబ్సిడీ అనంతరం సుమారు రూ. 85 వేల నుంచి రూ. 1.15 లక్షల వరకు ఉండవచ్చుదరఖాస్తు విధానం ాపీ-ఖఖూఖవీ పథకం ప్రయోజనం పొందేందుకు రైతులు తమ రాష్ట్రానికి సంబంధించిన దరఖాస్తు విధానాన్ని అనుసరించాలి. ఈ ప్రక్రియ రాష్ట్రాల వారీగా మారుతుంది. రైతులు కేంద్ర ప్రభుత్వ అధికారిక పోర్టల్ ద్వారా తమ రాష్ట్రానికి సంబంధించిన సమాచారం తెలుసుకోవచ్చు. సమీప వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. సోలార్ పంపుల వినియోగంతో రైతులు విద్యుత్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవడమే కాకుండా, దీర్ఘకాలంలో సాగు ఖర్చులను కూడా తగ్గించుకునే అవకాశం ఉంటుంది. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంటోంది.

# బీఆర్ఎస్ పాలనపై కవిత క్షమాపణలు స్వాగతిస్తున్నాం

బీఆర్ఎస్ పాలనపై టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత క్షమాపణలు చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గత పాలకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయాలని కవితకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాడారు. బీఆర్ఎస్ నేతలు డబుల్ 420 అని అభివర్ణించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. అసెంబ్లీకి వస్తే ఆయన మర్యాదకు ఇబ్బంది రానివ్వమని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైడ్రా మంచిదని సాధారణ ప్రజలు చెబుతున్నారని తెలిపారు. హైడ్రాకు మద్దతుగా ప్రజలు ర్యాలీ తీస్తున్నారని చెప్పారు. అయితే హైడ్రా విషయంలో హైకోర్టు తీర్పును గౌరవిస్తామని స్పష్టం చేశారు. తాము చెప్పాల్సింది కోర్టుకు చెబుతామని అన్నారు. రాజకీయం కోసమే హైడ్రాకు వ్యతిరేకమైన పిటిషన్లు వేస్తున్నారని ఆరోపించారు. హైడ్రాకి వ్యతిరేకంగా బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. కోర్టు పూర్తి తీర్పు ఇంకా రాలేదని గుర్తు చేశారు. మీడియాలో, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని తీసుకెళ్తోందంటూ బీఆర్ఎస్ పార్టీపై మంత్రి శ్రీధర్ బాబు నిప్పులు చెరిగారు.

## తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే

తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ నేతృత్వంలో 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఏర్పాటు కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దక్షిణ తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం కావడం శుభపరిణామమని, చదువుకున్న యువత పెద్ద సంఖ్యలో పార్టీలోకి చేరుతుండటం మార్పుకు సంకేతమని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న ఆయన... అనేక దేశాలు క్రిస్టియన్, ముస్లిం దేశాలుగా మారినా సనాతన ధర్మాన్ని ఏ శక్తీ నిర్మూలించలేకపోయిందని అన్నారు. ప్రస్తుతం యువజన ఉద్యమాల ముసుగులో విదేశీ నిధులు సేకరిస్తూ దేశాన్ని విభజించేందుకు కొన్ని కుట్రలు సాగుతున్నాయని, దేశ సమగ్రతను కాపాడుకోవడానికి ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. ఇది ప్రతి పదేళ్లకు ఒకసారి సాధారణంగా జరిగే ప్రక్రియ మాత్రమేనని, దీనిని అడ్డుపెట్టుకుని అనవసర భయాందోళనలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి ఒడిదుడుకులను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

## జూరాలకు పోటెత్తుతున్న కృష్ణమ్మ..

**ధర్మఘంట:** రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎల్ నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. అయినప్పటికీ కృష్ణానది మాత్రం జలకళను సంతరించుకుంటోంది. కృష్ణా నది ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న కుండపోత వర్షాలతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి గణనీయంగా పెరిగింది. వారం రోజులుగా ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక పరీవాహక ప్రాంతాల్లో విస్తారంగా వానలు పడుతుండటంతో జూరాలకు ఇన్‌ఫ్లో భారీగా వచ్చి చేరుతోంది. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టుకు 32,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా... అధికారులు క్రస్ట్ గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లే దాదాపు 30,700 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి ప్రవాహం నిలకడగా కొనసాగుతుండటంతో దిగువన ఉన్న శ్రీశైలం జలాశయానికి కృష్ణమ్మ వేగంగా చేరుతోంది. మహారాష్ట్ర, కర్ణాటకలోని పశ్చిమ కనుమలతో పాటు భీమా నది పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భీమా నది ప్రవాహాలు కూడా తోడైతే జూరాలకు ఇన్‌ఫ్లోలు మరింత పెరిగే అవకాశం ఉంది.


# బ్లాక్‌మెయిల్ కోసమే హైడ్రా

హైడ్రా కమిషనర్‌ను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రం రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా స్పందించారు. హైడ్రాను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బ్లాక్‌మెయిల్ సాధనంగా వాడుకుంటోందని, హైకోర్టు తీర్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెంపపెట్టు వంటిదని ఆయన విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, బిల్డర్లను, సామాన్య పౌరులను లక్ష్యంగా చేసుకుని డబ్బులు వసూలు చేయడానికే హైడ్రాను ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. అధికార పక్షానికి చెందిన వారి ఆస్తుల జోలికి వెళ్లడం లేదని, ఇదే నిజమైతే ముఖ్యమంత్రి సోదరుడి అక్రమ కట్టడాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను రద్దు చేస్తామని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. దేశంలో ఏ అధికారి అయినా 63 సార్లు కోర్టు ధిక్కరణకు పాల్పడిన దాఖలాలు ఉన్నాయా అని కేటీఆర్ ప్రశ్నించారు. హైడ్రా రేవంత్ రెడ్డికి వేటకుక్కలా మారిందని, దీనిని అడ్డుపెట్టుకుని బిల్డర్ల వద్ద 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సోదరుడి నివాసంతో పాటు కాంగ్రెస్ నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్, మహేందర్ రెడ్డి, కేవీపీల అక్రమ కట్టడాలను ఎందుకు కూల్చివేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో కలిపేస్తామని స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కూడా కేటీఆర్ స్పందించారు. ఈ ఉదంతంతో దేశ యువత మొదటిసారిగా మోదీ ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన అసమర్థతతో సరైన మద్దతు ఇవ్వలేకపోవడంతో, విద్యార్థులే నేరుగా పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. అవసరం వచ్చినప్పుడు యువత తప్పకుండా స్పందిస్తుందని కేసీఆర్ గతంలోనే చెప్పారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ హయాంలో నీట్ పేపర్ మూడుసార్లు లీక్ అయిందంటూ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# తాడిచర్ల-2 ప్రాజెక్టును వేగవంతం చేయండి..

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, తెలంగాణ కార్మిక శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి సోమవారం ఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో భేటీ అయ్యారు. తాడిచర్ల-2 కోల్ బ్లాక్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని, అదే సమయంలో స్థానిక ప్రజలకు, సింగరేణి కార్మికులకు గరిష్ఠ ప్రయోజనాలు చేకూరేలా చూడాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ ప్రాజెక్టులో స్థానిక యువతకు, ముఖ్యంగా ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల వారికి ప్రాధాన్యతనిస్తూ కనీసం 1,000 ఉద్యోగాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. నిర్వాసిత కుటుంబాలకు సమగ్ర పునరావాస (R&R) సౌకర్యాలు కల్పించాలని, సింగరేణి రిటైర్డ్ కార్మికుల కనీస నెలవారీ పెన్షన్‌ను రూ. 10,000కు పెంచాలని డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) విస్తరణకు, కొత్త బొగ్గు గనుల అభివృద్ధికి మరియు గనుల ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన తోడ్పాటును అందించాలని కోరారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం తాడిచర్ల-2 కోల్ బ్లాక్‌ను ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ నేతల ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖలతో సంప్రదింపులు జరిపి, అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఇదే పర్యటనలో భాగంగా వారు కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయను కూడా కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం.. వాతావరణ శాఖ బిగ్ అలర్ట్



హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. గ్రేటర్ పరిధిలో సాయంత్రం నుంచి నాన్‌స్టాప్‌గా వర్షం కురిసింది. పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ సహా.. పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచింది. హైదరాబాద్ నగరంలో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు సెంట్రల్, ఈస్ట్, సౌత్ హైదరాబాద్ ప్రజలకు వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. సాయంత్రం 6:10 నుంచి 7:20 గంటల మధ్య కోర్ సిటీలో కుండపోత వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉత్తర, పశ్చిమ హైదరాబాద్‌ను వానలు ముంచెత్తడంతో పలుచోట్ల ట్రాఫిక్ నిలిచిపోయింది. అత్యవసరమైతే తప్ప ఇంట్లోంచి బయటకు రావద్దని నగరవాసులకు అధికారుల సూచనలు చేశారు. కాగా భారీ వర్షంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.. పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్నారు. అయితే.. ఇవాళ రాత్రికి కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ

## జగిత్యాల జీజీహెచ్‌కు స్పెషాలిటీ హబ్ హోదా: మంత్రి దామోదర రాజనర్సింహ

**ధర్మఘంట:** జగిత్యాల జీజీహెచ్‌కు స్పెషాలిటీ హబ్ హోదా కల్పించనున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ కీలక ప్రకటన చేశారు. తెలంగాణ సచివాలయంలో జగిత్యాల జిల్లా వైద్య సేవలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని (జీజీహెచ్) అన్ని స్పెషాలిటీ వైద్య సేవలు అందించే కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక వసతులతో కొత్త ఆస్పత్రి భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జగిత్యాల మెడికల్ కాలేజీలో అన్ని పీజీ కోర్సులకు దరఖాస్తు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోరుట్ల, మెట్‌పల్లి ప్రభుత్వ ఆస్పత్రులకు త్వరలోనే స్పెషలిస్ట్ వైద్యులను నియమించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,616 స్పెషలిస్ట్ డాక్టర్ల పోస్టుల్లో ఇప్పటికే 1,182 నియామకాలు పూర్తయ్యాయని, గత రెండున్నరేళ్లలో ఆరోగ్యశాఖలో 15 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు మంత్రి తెలిపారు. జగిత్యాలలో త్వరలో క్రిటికల్ కేర్ బ్లాక్‌తో పాటు ట్రామా కేర్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. సెంట్రల్ మెడిసినల్ స్టోర్ ద్వారా జిల్లా ఆస్పత్రులకు నిరంతర ఔషధాల సరఫరా జరుగుతోందని, సిజేరియన్ డెలివరీలు తగ్గించి నార్మల్ డెలివరీలను ప్రోత్సహించేందుకు నర్సులకు మిడ్‌వైఫరీ శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. జగిత్యాల జీజీహెచ్‌ను స్పెషాలిటీ హబ్‌గా, కరీంనగర్‌ను సూపర్ స్పెషాలిటీ హబ్‌గా అభివృద్ధి చేస్తూ, సబ్ సెంటర్ల నుంచి జిల్లా ఆస్పత్రుల వరకు ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# నూతన సీఐ సురేందర్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకుల సన్మానం

రాజేంద్రనగర్ జూలై 27 తెలంగాణ పత్రిక.



శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఫుచర్ సిటీ శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సురేందర్ రెడ్డి నీ శంషాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఏలాంటి విగాతం కలుగకుండా, గంజాయి, హుక్కా తదితర సంఘావిద్రోహులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నేరానియంత్రణలో మా అందరి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఫ్లోర్ లీడర్ నీరటి తన్వి రాజు ముదిరాజ్ , శంషాబాద్ మండల సర్పంచిల ఫోరమ్ అధ్యక్షులు పాలమాకుల్ సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్, సర్పంచులు ప్రభాకర్ గౌడ్,బాలు ముదిరాజ్, రావినాయక్,బిక్షపతి రెడ్డి,రవీందర్నాయక్, లక్ష్మి లింగం,ఆంజనేయులు, బిక్యనాయక్,గోపాల్ నాయక్, రాంగోపాల్,దేవేందర్ నాయక్,నర్సింహా, మాజీ సరంచుల ఫోరమ్ అధ్యక్షులు దండు ఇస్తారి, చిన్నగోల్కొండ సొసైటీ చైర్మన్ దా ణాకర్ గౌడ్, నర్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, కచారం మాజీ సర్పంచ్ బిక్షపతి,రమేష్ యాదవ్ మరియు కాంగ్రేస్ పార్టీ నాయకులు ఇంద్రారెడ్డి, దేవేందర్, పవన్ మరియు కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పక్షులు -- పర్యావరణ స్పృహపై సైన్స్ ప్రాజెక్టులు నిర్వహించాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి , జులై 28, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)





విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేలా “పక్షులు -- పర్యావరణ స్పృహ” అంశంపై సైన్స్ ప్రాజెక్టులు నిర్వహించాలని కామా రెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. మంగళవారం దోమకొండ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రతి విద్యార్థి పర్యావరణ స్పృహను పెంపొందించుకుని ప్రకృతి, పక్షుల సంరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. పక్షులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం, మొక్కలు నాటడం, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడం వంటి అలవాట్లు అలవరుచు కోవాలని సూచించారు. సంఖ్యాశాస్త్రాన్ని నిత్య జీవిత ంలో అన్వయించుకునే విధంగా నేర్చుకోవాలని, పదో తరగతి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను సమర్థవంతంగా వినియోగిం చుకొని శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని వంటగది, మరుగుదొడ్లు, ప్రయోగశాలలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వంటగదిలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబ ంధిత అధికారులకు సూచించారు. మరుగుదొడ్లను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచి విద్యార్థులకు పరిశు భ్రమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రయోగశాలల్లో అందుబాటులో ఉన్న పరికరాలను సక్రమంగా వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించాలని ఉపాధ్యా యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా విద్యాశా ఖ అధికారి మల్లికార్జున్, విద్యాశాఖ సమన్వయకర్త వేణుగోపాల్, మండల విద్యాశాఖాధికారి విజయకు మార్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్. ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లా అత్యవసర సేవకుల రిఫ్రెష్ ట్రైనింగ్

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూలై 28:





ఆపదలో ఆడుకునే ఆపద్బాంధవులు,సహాయ సేవకు లు 108 అంబులెన్స్ ఉమ్మడి వరంగల్ జిల్లా సేవకులు రిఫ్రెష్ ట్రైనింగ్ ప్రోగ్రాం హన్మకొండ కలెక్టరేట్ లో ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ అధ్వర్యంలో జూలై 27 నుండి ఆగస్టు 1 వ తేదీ వరకు జీవీకే ఈ ఏం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ ఇన్స్ట్రక్టర్ పార్వతమ్మ పర్యవేక్షణలో ఈ శిక్షణ జరుగుతున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కాలంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కి అత్యవసర సేవల్లో వచ్చే రోడ్డు ప్రమాదాలు,సీజనల్ వ్యాధులుజ్వరం, మూర్ఛ, పక్షవాతం, శ్వాస కోశ సంబంధిత వ్యాధులు,విష పురుగు కాటు,పురుగు మందు సేవించిన,చిన్న పిల్లల అత్యవసర చికిత్సలతో పాటు వివిధ ప్రాథమిక వైద్యసేవలు అత్యవసరంగా అందించే విధి విధానాలు,అసెస్మెంట్ ట్రీట్మెంట్ సంవత్సరంలో ప్రతి 6 నెలలకోసారి ఈ పున్నచరణ శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వ అనుమతితోజరు గుతుందని ,ఈ శిక్షణతో ఆపదలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు వచ్చిన ప్రాణాలు కాపాడే ప్రయత్నం కోసం ఈ ఏం టి కి పూర్తి అవగాహనతో పాటు ప్రీ హాస్పిటల్ కేర్ అందించడానికి సులువుగా ఉంటుందని తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా మానవ మనుగడలో రోజు రోజుకు పెరుగుతున్న వ్యాధుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేద ,బీద,సదా ప్రజల ప్రాణాలు కాపాడడానికి జీవీకే ఈ ఏం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని ఈ శిక్షణ శిబిరంలో ఈ ఏం టి లకు రానున్న రోజుల్లో మరింత అత్యవసర సేవలు అందించే దిశగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవీకే ఏం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ ఇన్స్ట్రక్టర్ పార్వతమ్మ,ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, వరంగల్ జిల్లా మేనేజర్భరత్,హన్మకొండ జిల్లా మేనేజర్ శ్రీనివాస్,ములుగు జిల్లా మేనేజర్రాజుకుమార్, భూపాలపల్లి మేనేజర్ రాజు నాయక్,తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యవసర సేవలు అందించే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లు ఉన్నారు

# ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

మునగాల, జూలై 28 తెలంగాణ పత్రిక




మునగాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అధ్యక్షతన మంగళవారం మండలస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీజనల్ సందిగ్ధత ప్రభావం, వీబీజీ రాంజీ జలసిరి కార్యక్రమం వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, అమలులో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. జిల్లా పరిషత్ సీఈవో శిరీష, డిప్యూటీ సీఈవో మహాలక్ష్మి మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, జలసిరి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అలాగే గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీఓ నరేష్, పీఏసీఎస్ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, రామిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 28 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధి ఖానాపూర్ గ్రామం ఒక కాలువలో 35 నుండి 40 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని పురుషుడి మృతదేహం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి ఎడమ చేతి పై పచ్చబొట్టు ఉన్నట్లు, నల్లటి టీ షర్టు తెల్లటి షార్ట్ ధరించి ఉన్నట్లు తెలిపారు పోలీసులు తెలిపారు . వివరాల ఆధారంగా మృతుడిని ఎవరైనా గుర్తించినట్లయితే నార్సింగి పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని లేదా 100 నెంబర్ కు డయల్ చేయాలని నార్సింగి పోలీసులు ప్రజలకు తెలియజేశారు.

# కొనసాగుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లా అత్యవసర సేవకుల రిఫ్రెష్ ట్రైనింగ్



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూలై 28:

ఆపదలో ఆడుకునే ఆపద్బాంధవులు,సహాయ సేవకులు 108 అంబులెన్స్ ఉమ్మడి వరంగల్ జిల్లా సేవకులు రిఫ్రెష్ ట్రైనింగ్ ప్రోగ్రాం హన్మకొండ కలెక్టరేట్ లో ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ అధ్వర్యంలో జూలై 27 నుండి ఆగస్టు 1 వ తేదీ వరకు జీవీకే ఈ ఏం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ ఇన్స్ట్రక్టర్ పార్వతమ్మ పర్యవేక్షణలో ఈ శిక్షణ జరుగుతున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కాలంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కి అత్యవసర సేవల్లో వచ్చే రోడ్డు ప్రమాదాలు,సీజనల్ వ్యాధులుజ్వరం,మూర్ఛ,పక్షవాతం,శ్వాస కోశ సంబంధిత వ్యాధులు,విష పురుగు కాటు,పురుగు మందు సేవించిన,చిన్న పిల్లల అత్యవసర చికిత్సలతో పాటు వివిధ ప్రాథమిక వైద్యసేవలు అత్యవసరంగా అందించే విధి విధానాలు,అసెస్మెంట్ ట్రీట్మెంట్ సంవత్సరంలో ప్రతి 6 నెలలకోసారి ఈ పున్నచరణ శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వ అనుమతితోజరుగుతుందని ,ఈ శిక్షణతో ఆపదలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు వచ్చిన ప్రాణాలు కాపాడే ప్రయత్నం కోసం ఈ ఏం టి కి పూర్తి అవగాహనతో పాటు ప్రీ హాస్పిటల్ కేర్ అందించడానికి సులువుగా ఉంటుందని తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా మానవ మనుగడలో రోజు రోజుకు పెరుగుతున్న వ్యాధుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేద ,బీద,సదా ప్రజల ప్రాణాలు కాపాడడానికి జీవీకే ఈ ఏం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని ఈ శిక్షణ శిబిరంలో ఈ ఏం టి లకు రానున్న రోజుల్లో మరింత అత్యవసర సేవలు అందించే దిశగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవీకే ఏం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ ఇన్స్ట్రక్టర్ పార్వతమ్మ,ఉమ్మడి వరంగల్ జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, వరంగల్ జిల్లా మేనేజర్భరత్,హన్మకొండ జిల్లా మేనేజర్ శ్రీనివాస్,ములుగు జిల్లా మేనేజర్రాజుకుమార్,భూపాలపల్లి మేనేజర్ రాజు నాయక్,తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యవసర సేవలు అందించే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లు ఉన్నారు.

# మోరపల్లిలో జడ్పీ స్కూల్లో భాలసభ అభివృద్ధి ప్రణాళికల సమావేశం

జగిత్యాల, జూలై 28 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల రూరల్ మండల్ మోరపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా సర్పంచ్ కట్ట రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి సంబందించిన ప్రణాళికల అంశాలు గురించి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో బాలసభ కార్యక్రమంలో వివరించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ అగునూరి గంగారాజం ప్రభన్న సుగుణ కార్యదర్శి హుమేరా పాలకవర్గం కుర్మ తిరుపతి బొల్లె అనిల్ బొమ్మకంటి గంగాధర్ కొత్తకొండ లింగన్న సంకోజి శేఖర్ అంగన్వాడి సూపర్వైజర్ లావణ్య ఏఎన్ఎం శిరీష ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ప్రైవేట్ స్కూల్ బస్ ఢీ స్వల్ప గాయాలు

-ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు



జగిత్యాల, జూలై 28 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్ ఫారెస్ట్ కార్యాలయం సమీపంలోని ఖానాపూర్ నిర్మల్ వెళ్ళే ఆర్టీసీ బస్సు ప్రైవేట్ పాఠశాల బస్సును ఢీ కొన్నది. పాఠశాల బస్సులో 20 మంది విద్యార్థులు ఉండగా నలుగురు పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయని సమచారం. ఈ ఘటనలో స్వల్ప పెను ప్రమాదం తప్పటంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పట్టణం వాసులు కోరుతున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బీరుపూర్, జూలై 28 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా బీరుపూర్ మండల్ తాళ్లదర్మారం గ్రామానికి చెందిన కర్రే ప్రమీల కు సిఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ చల్ల వినోదలక్ష్మణ్ అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. సర్పంచ్ వెంట గ్రామ ప్రజలు నాయకులు తదితరులు ఉన్నారు.

# వినియోగానికి పనికిరాని విద్యుత్ కంప్యూటర్స్ కు బహిరంగ వేలం



జగిత్యాల, జూలై 28 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వినియోగానికి పనికిరాని విద్యుత్ కంప్యూటర్ ఆర్టికల్స్ బహిరంగ వేలం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ చేతన్ నితిన్ పర్యవేక్షణలో యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేలం నిర్వహించారు. ఈ ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం ఆదాయాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఖాతలో జమ చేయనున్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వేణు సైదులు ఐటి కోర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆర్ఎస్ఐలు కొనుగోలుదారులు పాల్గొన్నారు.

## కోటగిరిలో వైభవంగా బోనాల పండుగ వేడుకలు

-శ్రీవేద పాఠశాల ఆధ్వర్యంలో



కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 28.

కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం శ్రీ వేద పాఠశాల ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు బోనం ఎత్తుకొని గ్రామంలోని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. విద్యార్థులు పోతరాజుల వేషధారణలో గ్రామస్థుల అందరిని ఆకర్షించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు బోనాల పండుగను నిర్వహించారు. విద్యార్థుల వేషాధారణలు ప్రతి ఒకరిని అలరించాయి గ్రామంలోని అన్ని గ్రామ దేవతలకు ఒడి బియ్యం చీరాసారలతో మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేద పాఠశాల డైరెక్టర్ తెల్ల రవికుమార్ కరస్పాండెంట్ అక్షర ఉపాధ్యాయ బృందం చంద్రకళ సంగీత సుప్రియ పూజ సావిత్రి గంగాసాగరి సంగీత సువర్ణ అశ్విని సాయి పవన్ సాయినాథ్ రాము నాగరాజు భీమ్రావు రమేష్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవాలి








-పంటల మార్పిడితో అధిక దిగుబడులు పొందాలిలి

-వరి బదులు ఆరుతడి పంటలను సాగు చేయాలి

-రైతు నేస్తం 100వ ఎపిసోడ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

నంగునూరు, జూలై 28(తెలంగాణ పత్రిక):

ఎల్‌నినో సవాళ్లను అవకాశాలుగా మలుచుకుని పంటల మార్పిడి, నీటి సంరక్షణ, ఆయిల్ పామ్ విస్తరణ ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైతాంగానికి పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా ఆగస్టు చివరి వారం నుంచి సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షపాతం లోటు ఏర్పడి భూగర్భ జలాలు గణనీయంగా తగ్గే పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని జిల్లా రైతులను అప్రమత్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధిక నీటి అవసరం ఉండే వరి సాగును తగ్గించాలన్నారు. నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతు నేస్తం" 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.హైమావతి నంగునూరు మండలం నర్మేట రైతు వేదిక నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంటల మార్పిడి, ఎల్‌నినో ప్రభావం, వాతావరణ పరిస్థితులు, వర్షాపాతం అంచనాలు, భూగర్భ జలాల పరిస్థితి, ఆయిల్‌పామ్ సాగు అవకాశాలపై విస్తృతంగా దిశానిర్దేశం చేశారు.

**వరి సాగుపై పునరాలోచన అవసరం**

నర్మేట రైతువేదికలో కలెక్టర్ కె.హైమావతి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాల ప్రారంభమైన జూన్, జూలై నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురియలేదని తెలిపారు. ప్రస్తుతం కొద్దిపాటి వర్షాలు పడుతున్నా... ఆగస్టు చివరి వారం నుంచి వర్షాల లోటు తీవ్రంగా ఉండే అవకాశముందని వాతావరణ శాస్త్రవేత్తల అంచనాలను వివరించారు. సిద్ధిపేట జిల్లాలో రైతులు సంప్రదాయంగా అధికంగా వరి సాగు చేస్తున్నారని చెప్పారు. ఒక ఎకరం వరి పండించేందుకు అవసరమయ్యే సాగు నీటితో ఐదు ఎకరాల ఆరుతడి పంటలను సాగు చేయవచ్చని చెప్పారు. ప్రస్తుతం నీటి లభ్యత ఉన్నట్లుగా కనిపించినా, వరి పంట ఏపుగా పెరిగే ఆగస్టు చివరి వారం, సెప్టెంబర్ నెలల్లో భూగర్భ జలాలపై తీవ్ర ఒత్తిడి ఏర్పడి బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఫలితంగా వరి పంట నష్టపోయే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులు జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

**చిరు, పప్పుధాన్యాల సాగుకు ప్రాధాన్యం**

రైతుల ఆదాయం తగ్గకుండా ఉండేందుకు మార్కెట్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కందులు, పెసర్లు, మినుములు వంటి పప్పు ధాన్యాలు, రాగులు, సజ్జలు, కొర్రలు వంటి చిరు ధాన్యాల(మిల్లెట్ల) సాగును ప్రోత్సహించాలని చెప్పారు. భూమిని ఖాళీగా ఉంచకుండా ఆముదం వంటి పంటలను కూడా సాగు చేయవచ్చని పేర్కొన్నారు.

**ఆయిల్ పామ్ సాగులో జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దాలి**

నర్మేటలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఉండటం జిల్లాకు చెందిన రైతులకు ప్రత్యేక అవకాశమని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేపట్టి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలి**

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవాలంటే వర్షపు నీటి సంరక్షణ అత్యంత కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. వీబీజీరామ్ పథకం కింద ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, సామూహిక ఇంకుడు గుంతలు, రూఫ్ వాటర్ రీచార్జ్ నిర్మాణాలు, బోర్‌వె ల్ రీచార్జ్ నిర్మాణాలు ఏర్పాటు చేయడమొక్కటే మార్గమన్నారు. వీటి ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేటట్లు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయిలో నీటి సంరక్షణ ఉద్యమాన్ని విస్తృతంగా నిర్వహించాలని కోరారు.

**ప్రజాప్రతినిధులు ముందుండాలి**

గ్రామాల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, రైతు సంఘాలు, ఇతర ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రతి నీటి చుక్కను సంరక్షించే కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వర్షాభావ పరిస్థితులను సమష్టిగా ఎదుర్కొనేందుకు రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి, నర్మెట సర్పంచ్ స్వాతి, పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో చైతన్యం నింపిన 'మేలుకొల్పు' పోలీస్ కళాబృందం








-మెదక్ జిల్లా పోలీసుల వినూత్న అవగాహన కార్యక్రమం

-సైబర్ నేరాలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, రోడ్డు భద్రతపై విద్యార్థులకు విలువైన సందేశాలు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 28 (తెలంగాణ పత్రిక):

విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు మెదక్ జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న 'మేలుకొల్పు' కార్యక్రమం మరోసారి ఆకట్టుకుంది. మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు మంగళవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ కళాబృందం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. హెడ్ కానిస్టేబుల్ హెచ్.నరేందర్, జనార్ధన్, ఇసాక్ తో కూడిన కళాబృందం పాటలు, నృత్యాలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థులను ఆలోచింపజేస్తూ, అలరిస్తూ పలు కీలక అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించింది. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, బాల్య వివాహాల అనర్థాలు, రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యత, ప్రేమ వ్యవహారాల్లో విద్యార్థులు పాటించాల్సిన అప్రమత్తత, అలాగే సమాజాన్ని ప్రభావితం చేస్తున్న వివిధ సామాజిక రుగ్మతలపై చక్కటి సందేశాలను అందించారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ. సాంబయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, క్రమశిక్షణతో కూడిన జీవితానికి, చట్టాల పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పాఠశాల దశలోనే మంచి విలువలు అలవర్చుకుంటే విద్యార్థులు భావి భారత పౌరులుగా ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. కళాబృందం ప్రదర్శించిన సందేశాత్మక గీతాలు, నాటికలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతి అంశాన్ని ఆసక్తిగా వీక్షించిన విద్యార్థులు పోలీసు శాఖ అందించిన సూచనలను శ్రద్ధగా ఆలకించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, యువతలో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు మెదక్ జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందించారు.

# రైతులు వరి పంటను తగ్గించి, ఆరుతడి పంటలను సాగు చేయాలి

మునగాల – ప్రతినిధి, జూలై 28, తెలంగాణ పత్రిక

మునగాల రైతు వేదికలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం 100 వ ఎపిసోడ్ సందర్భంగా విత్తనమేళ ను మునగాల రైతువేదికలో మంగళవార ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి మహాలక్ష్మి పాల్గొని రైతులకు మినుములు, కందులు, పేసర్ల విత్తనాలను పంపిణీ ప్రారంభించారు. రైతులు వరి పంటను తగ్గించి, ఆరుతడి పంటలను సాగు చేయాలని, నానో యూరియా, నానో డీఏపీ ఎరువులు వాడాలని సూచించారు. ఆరుతడి పంటల విత్తనాలు మునగాల సహకార సంఘంలో అందుబాటులో ఉంటాయని, కావాల్సిన రైతులు కొనుగోలు చేయవచ్చని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సరిత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన దయాళ్, మండల వ్యవసాయ అధికారి రాజు, ఎంపీఓ నరేష్, ఏపీవో శైలజ, మండల స్థాయి అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, సర్పంచులు నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, మట్టయ్య, అన్ని గ్రామాల సర్పంచులు, సహకార సంఘాల చైర్మన్ లు, సునీత, సహకార సంఘాల సిబ్బంది, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రైతులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్య బలోపేతమే విద్యాభివృద్ధికి పునాది





**-1, 2వ తరగతుల విద్యార్థులకు చదవడం, రాయడం తప్పనిసరిగా నేర్పాలి**
**-జిల్లా కలెక్టర్ కె.హైమావతి**
**-పాలమాకుల జెడ్పీహెచ్ఎస్ ఆకస్మిక తనిఖీ**
**-మధ్యాహ్న భోజన నాణ్యతపై ఆగ్రహం**

నంగునూరు,జూలై 28(తెలంగాణ పత్రిక):

ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు చదవడం, రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు పటిష్టంగా అందిస్తే విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు, ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధం చేసిన అన్నం, వంకాయ, ఆలుగడ్డ, టమాట కూర, సాంబార్ తదితర వంటకాలను పరిశీలించారు. వాటి నాణ్యత, పరిమాణాలపై ఆరా తీశారు. పాఠశాలకు హాజరైన 108 మంది విద్యార్థులకు తయారు చేసిన కూర సరిపోతుందా అని ప్రశ్నించారు. సాంబారులో సొరకాయ, మునగ ముక్కలు కేవలం మొక్కుబడిగా వేసినట్లు కనిపిస్తున్నాయని అడిగారు. విద్యార్థుల సంఖ్యకు తగినంత పరిమాణంలో కూరగాయలు వినియోగించ లేదని గుర్తించారు. వంట సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో నిర్లక్ష్యానికి తావు లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూను ప్రతిరోజూ తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రతి వంటకం విద్యార్థులందరికీ సరిపోయే విధంగా, రుచికరంగా, పోషక విలువలతో తయారు చేయాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ఎస్జీటీ ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను సందర్శించి, ఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ముఖ్యంగా 1వ, 2వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించాలని సూచించారు. ఆ తరగతుల విద్యార్థులకు చదవడం, రాయడం ఎట్టి పరిస్థితుల్లోనూ నేర్పించాలని, విద్యా పునాదులు బలంగా ఉండేలా కృషి చేయాలని ఆదేశించారు. 3వ, 4వ తరగతుల విద్యార్థులకు బోధించే ప్రతి సబ్జెక్టును కార్యాచరణ ఆధారిత పద్ధతుల్లో(యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్) బోధించాలని సూచించారు. పిల్లలు ఆసక్తిగా, ఆనందంగా నేర్చుకునే వాతావరణాన్ని తరగతి గదుల్లో సృష్టించాలని తెలిపారు. కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకత పెంపొందే విధంగా బోధనా పద్ధతులు ఉండాలని పేర్కొన్నారు. ప్రాథమిక విద్య బలోపేతం అయితేనే ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరుగుతుందని కలెక్టర్ అన్నారు. చిన్న వయస్సులోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తే, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించేందుకు మరింత ఆసక్తి చూపుతారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని చెప్పారు ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలలలో విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజన నాణ్యత, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఈరోజు నుంచే ఆషాఢ బోనాలు

**-బూడిదగడ్డ మహంకాళి ఆలయంలో వైభవంగా ఉత్సవాలు**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 28

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బూడిదగడ్డ బస్తీలో వెలసిన శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం, శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత భాగ్యేశ్వర స్వామి పంచాయతన క్షేత్రం, శ్రీ పోచమ్మ దేవి క్షేత్రపాలిక అమ్మవారి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించే ఆషాఢమాస బోనాల మహోత్సవాలకు సర్వం సిద్ధమైంది. జూలై 29 నుంచి ఆగస్టు 2 వరకు ఐదు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఈ జాతరకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, రంగురంగుల తోరణాలతో సుందరంగా అలంకరిస్తున్నారు. బోనాల జాతరకు వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. భక్తులు అమ్మవారిని దర్శించు



కుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ కోరింది. ఆలయ చరిత్రలోకి వెళితే, 1963లో పాశి కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం స్థాపించబడింది. అనంతరం 1995 నుంచి శ్రీ నరేంద్ర భవాని స్వామి వారి ఉపాసనతో ఆలయం మరింత అభివృద్ధి చెంది భక్తుల విశ్వాసానికి కేంద్రంగా నిలిచింది. కోరికలు తీర్చే కొంగుబంగారంగా మహంకాళి అమ్మవారు భక్తుల ఆరాధన అందుకుంటున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రతి ఏడాది నిర్వహించే బోనాల జాతరను ఈసారి మరింత ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఉత్సవాల విజయవంతానికి భక్తులు తమ శక్తి మేరకు ధన, ద్రవ్య, వస్తు రూపంలో సహకారం అందించాలని విజ్ఞప్తి చేసింది. ప్రధాన కార్యక్రమాలు జూలై 31 (శుక్రవారం) ఉదయం 10 గంటలకు శ్రీ మహంకాళి అమ్మవారి రథోత్సవం ఘనంగా నిర్వహించబడుతుంది. ఆగస్టు 2 (ఆదివారం) మధ్యాహ్నం 1 గంటకు భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టనున్నారు. బోనాల సందర్భంగా ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు, పూజలు, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని భక్తులకు ఆహ్వానం పలికారు.

# డ్రగ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి





**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**
**-వివిధ శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 28, తెలంగాణ పత్రిక

మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, డ్రగ్స్ వినియోగం నివారణ, అక్రమ రవాణా కట్టడి, యువతలో అవగాహన కల్పించే అంశాలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు, రవాణా, విక్రయాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగించాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ డ్రగ్స్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారిని గుర్తించి, వారికి అవసరమైన వైద్య చికిత్స, కౌన్సెలింగ్ అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించడంతో పాటు, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి హిమశ్రీ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, మున్సిపల్, విద్యా శాఖ, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

పాపన్నపేట,జులై 28:(తెలంగాణ పత్రిక)

మండలకేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలను మెదక్ జిల్లా విద్యాధికారి రాజు మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు ,పాఠశాల పరిసరాలు పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పిఆర్టియు నాయకులు మొదటిసారి వచ్చిన డిఈఓ రాజును సన్మానించారు. ఆయన వెంట సీఎంఓ రాజు, ఎంఈఓ ప్రతాప్ రెడ్డి ప్రధాన ఉపాధ్యాయులు మహేశ్వర్ ,శ్రీనివాసరావు నార్సింగి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, నాగరాజు, వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## దమ్మన్నపేట మోడల్ స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 28

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట మోడల్ స్కూల్‌లో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ( ఆర్ బిఎస్ కే) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ అరుణ అఖిల్‌తో పాటు వైద్య సిబ్బంది విద్యార్థుల ఎత్తు, బరువు, కంటి చూపు, దంతాలు, వినికిడి, రక్తహీనత తదితర అంశాలను పరీక్షించారు. అనంతరం రక్తహీనత నివారణలో భాగంగా విద్యార్థులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలు గుర్తించిన విద్యార్థులను తదుపరి చికిత్స కోసం సంబంధిత వైద్య కేంద్రాలకు వెళ్లాలని వైద్యులు తెలిపారు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పోషకాహారం తీసుకోవాలని, ఐరన్ మాత్రలను వైద్యుల సూచనల మేరకు తీసుకోవాలని వైద్యులు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబు జాన్ సుమలత సుహాసిని మంజుల తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయంలో ఫామ్ పాండ్లు

**-రైతులకు బహుముఖ ప్రయోజనాలు**
**-అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మలిక్**
**-ముఖ్య అతిథిగా ఎంపీడీఓ. సత్యనారాయణ**



గూడూరు మండల ప్రతినిధి:- జూలై 28. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని వడ్డెర గూడెంలోని, గూడూరు రైతు వేదికలో, రైతు విత్తనాల మేళ కార్యక్రమాన్ని గూడూరు మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గూడూరు మండల అభివృద్ధి అధికారి అడ్లకట్ల సత్యనారాయణ పాల్గొన్నారు. తధానంతరం గూడూరు మండల వ్యవసాయ అధికారి మొహమ్మద్ అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ.. వ్యవసాయంలో వర్షపు నీటిని ఒడిసిపట్టి అవసరమైన సమయంలో వినియోగించుకునేందుకు ఫామ్ పాండ్లు (వ్యవసాయ కుంటలు) ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం వంటి సందర్భాల్లో ఫామ్ పాండ్లు రైతులకు వరంగా నిలుస్తాయని అన్నారు. వర్షపు నీటిని నిల్వ చేసి పంటలకు అవసరమైన సమయంలో ప్రాణాధార నీటిగా అందించవచ్చునని, వర్షాభావం వల్ల పంటలు ఎండిపోకుండా కాపాడవచ్చునని, భూగర్భ జలాలు పెరగడానికి దోహదపడతాయని, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులతో నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చునని,కూరగాయలు, పండ్ల తోటలు, పప్పుధాన్యాలు అలాగే ఇతర పంటలకు కీలక సమయంలో నీటిని అందించవచ్చునని, చేపల పెంపకం వంటి అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలకు కూడా ఉపయోగపడుతుందని, నేల కోతను తగ్గించి, వర్షపు నీటి వృథాను నివారిస్తుందని సూచించారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించి రైతుల ఆదాయ స్థిరత్వానికి తోడ్పడుతుందని, ప్రస్తుతం వర్షపాతం అనిశ్చితంగా ఉన్న నేపథ్యంలో రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్లను ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని కోరారు. ఇది భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించడంలో, పంటలను రక్షించడంలో ఎంతో దోహద పడుతుంది. ఈ కార్యక్రమంలో టి ఏ , ఏఈఓ లు , రైతులు పాల్గొన్నారు.

# మట్టి రోడ్డు మరమత్తులు

-సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపిన రైతులులి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 28, తెలంగాణ పత్రిక



ఇటీవల కురిసిన మోస్తరు వర్షాలకు గ్రామీణ రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రభుత్వం ముందస్తుగా అంచనా వేయకపోవడంతో పాటు ముంద స్తు ప్రణాళికలు లేకపోవడంతో పాడైన రోడ్లపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దాంతో స్థానిక నాయకులే తాత్కాలిక మరమత్తులు చేయిస్తున్నారు. కిష్టంపేట గ్రామం లోకి బండపల్లి కి వెళ్లే దారి లో (ఒర్రె దగ్గర ) మట్టి రోడ్డు గుంతలు పడి, గ్రామస్తులు రాకపో కలకు పడుతుండగా, గ్రామ సర్పంచ్ మొకాన పెల్లి దేవరాజు సొంత ఖర్చులతో జేసీపీ సహాయం తో గుంతలలో మట్టి పోయించాడు.ప్రస్తుతానికి తాత్కాలిక మట్టి రోడ్డు ఇబ్బందులు లేకుండా ఉందని,దీంతో పలువురు, రైతులు,గ్రామస్తులు, కృతజ్ఞతలు తెలిపారు.

# కల్వకుంట్ల కవితకు మద్దతుగా భారీగా తరలి వెళ్లిన గంభీరావుపేట మహిళలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 28

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత పరామర్శ నిమిత్తం మంగళవారం రోజున వస్తున్న సందర్భంగా గంభీరావుపేట మండల టీఆర్ఎస్ నాయకులు కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో మండలం నుంచి మహిళలు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నేరెళ్ల గ్రామానికి తరలివెళ్లారు ఈసందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కూర సురేష్ మాట్లాడుతూ, కల్వకుంట్ల కవిత పర్యటనలో భాగంగా మండలం నుండి మహిళలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి టిఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవితకు మద్దతు తెలిపారని సచ్చనంగా మద్దతు తెలపడానికి వచ్చిన మహిళలకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కూర సురేష్ పటేల్ తెలిపారు.

# భద్రాద్రి కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లో వరుస దొంగతనాలు

-ప్రయాణికుల్లో ఆందోళన
-భద్రతా చర్యలు పెంచాలని విజ్ఞప్తి.



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 28

భద్రాద్రి కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లో ఇటీవల వరుసగా దొంగతనాలు జరుగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రద్దీని ఆసరాగా చేసుకుని గుర్తుతెలియని దుండగులు మొబైల్ ఫోన్లు, నగదు, హ్యాండ్‌బ్యాగులు, ఇతర విలువైన వస్తువులను అపహరిస్తున్నట్లు పలువురు బాధితులు తెలిపారు.

ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఇటీవల పలువురు ప్రయాణికులు తమ వస్తువులు పోయినట్లు పోలీసులకు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. బస్టాండ్‌లో సీసీ కెమెరాల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడంతో పాటు పోలీసు గస్తీని పెంచాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రయాణికులు తమ విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



# ప్రజల చూపు ప్రభుత్వ దవాఖాన వైపు







-ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.131 కోట్ల విలువైన వైద్య సేవలు..
-2 సంవత్సరాల కాలంలో రెండు వేల పై చిలుకు అర్థో సర్జరీలు..
-రికార్డు స్థాయిలో 5 వేల డెలివరీలు..
-రూ.51 కోట్లతో 50 పడకల నుండి 100 పడకలకు ఆధునీకరణ..
-కాంగ్రెస్ హయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు..
-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 28 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు.ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా తనే పత్రి వార్డుకు కలియ తిరుగుతూ ప్రతి ఒక్కరిని కలుస్తూ వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 131కోట్ల విలువైన వైద్య సేవలను అందించడం జరిగిందని అలాగే ఆసుపత్రికి సంబందించి రూ.40 లక్షల రూపాయల వ్యయంతో వివిధ విభాగాలకు సంబందించి అత్యధునిక సామాగ్రిని వైద్య సేవల కోసం అందజేయడం జరిగింది అని కంటి శుక్లలు ముందు వెనుక భాగాలు పరీక్షించే అత్యధునిక పరికరాలు, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని కొలిచే పరికరాలు,పంటి రూట్ కెనాల్ చేసే అత్యధునిక పరికరాలు,మోకాళ్ళ కీళ్ల మార్పిడి తొడ ఎముక కాళీ ఎముక పరికరాలు, ఆపరేషన్లో ఉపయోగపడే ఆత్యాధునికమైన ఎక్రేస్ ఇమేజింగ్ పరికరాలు, నడుము మెడ నొప్పులను తగ్గించే అత్యధికమైన పరికరాలు మరియు మోకాలు గుజ్జు అరగకుండా కండరాలు బ్రీత్ తగ్గించే పరికరాలు, చెవి వినికిడి సామర్థ్యం లెక్కించే యంత్రం చెవి ముక్కు గొంతు లోపలి భాగాలను పరీక్షించే యంత్రాలతో పాటు చర్మ వ్యాధులను పరీక్షించే అత్యాధునికమైన డేర్మ చైర్ అన్ని రకాల పరికరాలు మరియు చిన్న చిన్న పులిపిర్లు తొలగించే కాటన్ యంత్రం మరియు అన్ని రకాల యంత్రాలను ?40 లక్షల రూపాయల నిధులతో ఆసుపత్రిలో సమకూర్చడం జరిగింది అని అన్నారు. సంవత్సర కాలం నుండి దాదాపు 50 లక్షల రూపాయల వ్యయంతో 10 వార్మర్లు, 7 ఫోటో థెరపీ యూనిట్లు, 2 సిపాపు,1 వెంటిలేటుతో, ( ఎస్ ఎన్ సీ యూ) ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు అలాగే విజయవంతంగా ఈరోజు వరకు 990 మంది నవజాతి శిశువులకు సంవత్సర కాలంలో దాదాపు 9 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేసి వైద్య సేవలు అందించడం జరిగిందని అన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ సహకారంతో ఎస్ ఎన్ యూ లో నవజాతి శిశువులకు సేవలు అందించడం కోసం కరీంనగర్ 3 నెలలు కొంతమంది స్టాఫ్ కి ట్రైనింగ్ ఇప్పిచ్చి సంవత్సరం కాలం నుండి జీతాలు ఇస్తూ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఆసుపత్రికి 20 లక్షల రూపాయల వ్యయంతో నూతన ఆంబులెన్స్ ను అందించిన అందించడం జరిగింది. అదేవిధంగా రెండు సంవత్సరాల కాలంలో దాదాపు 2081 మందికి ఆర్థో సర్జరీలు చేయడం జరిగింది దాదాపు 10 కోట్ల 40 లక్షల 50 వేల రూపాయల వరకు ఈ రెండు సంవత్సరాలల్లో ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా వైద్యసేవలు అందజేయడం జరిగింది. అదేవిధంగా దాదాపు 6478 మందికి జనరల్ సర్జరీలు చేయడమైనది దాదాపు 32 కోట్ల 38 లక్షల 50 వేల రూపాయల వరకు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సర కాలంలో దంతా వైద్యనికి సంబందించి దాదాపు 216 కి సర్జరీలు చేయడం జరిగింది. 21లక్షల 60 వేల వరకు ఖర్చు చేయడమైనది. దాదాపు 3096 కటారక్ సర్జరీలు జరుగుతే సుమారు 94 లక్షల 98 వేల రూపాయలు వరకు ఖర్చు చేయడం జరిగింది. దాదాపు 1000 విలువ గల ఖ+ూ స్కానింగ్లు 40,923 జరిగాయి సుమారు 4 కోట్ల 9 లక్షల 20 వేల వరకు ఖర్చు చేయడం జరిగింది. దాదాపు 2355 మందికి టూడికో పరీక్షలు చేయడం జరిగింది సుమారు 47 లక్షల 10 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది అని అన్నారు. దాదాపు 32 వేల 38 మందికి జుజ+ పరీక్షలు చేయడం జరిగింది సుమారు కోటి 13 లక్షల పై చిలుకు ఖర్చు చేయడం జరిగింది. మన ఆసుపత్రి సంబందించి దాదాపు ల్యాబ్ టెస్ట్ లు మరియు చర్మ ఒపీ గాని ఫిజియో థెరఫీ గాని అలాగే దాదాపు 5067 డెలివరీలు చేయడం జరిగింది. 25 కోట్ల 33 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. జిల్లా ఆసుపత్రిలో 1 లక్ష విలువ చేసే ల్యాప్కో స్కోపి 24 సర్జరీలు, 2 లక్షల వీలువ చేసే 3 ఆర్తోస్కోప్ సర్జరీలు , 1 లక్ష వీలువ చేసే 3 యూరాలజీ సర్జరీలు చేయడం జరిగింది 33 లక్ష రూపాయలు ఖర్చు చేయడం జరిగింది ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఆసుపత్రికి సంబంధించి ఈ రెండు నర సంవత్సరాలల్లో 5 లక్షల 12 వేల 290 మంది మందులు ఇవ్వడం జరిగింది సుమారు దీని విలువ 25 కోట్ల 60 లక్షల 45 వేల రూపాయలు వరకు ఒపీ మీద పెషేంట్లకు ఖర్చు చేయడం జరిగింది అని తెలిపారు. ఆసుపత్రి రెండు సంవత్సరాల్లో 131 కోట్ల 62 లక్షల 68 వేల రూపాయలు పేద ప్రజానీకనికి ప్రభుత్వం ఆసుపత్రి ద్వారా ఖర్చు చేయడం జరిగింది. రెండు సంవత్సరాల క్రితం పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఆరోగ్యకరంగా పేషెంట్లు వస్తే సరైన వైద్య సేవలు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు.ప్రజా ప్రభుత్వంలో ఈ రెండు నారా సంవత్సరాలల్లో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని 130 కోట్ల పై చిలుకు రూపాయలతో ఈ రెండు సంవత్సరాలల్లో పేదల వైద్య సేవలు అందించే విధంగా మన పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేసుకోవడం జరిగిందని తెలిపారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా మంత్రి శ్రీధర్ బాబు వారందరి సహకారంతో ఆస్పత్రిని అభివృద్ధి చేసుకోవడం జరిగింది. గత పది సంవత్సరాల్లో పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిని కనీసం పట్టించుకోకుండా వైద్య సేవలు అందించకుండా నిర్వీర్యం చేశారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో నంబర్ వన్ స్థానం రావడానికి కృషి చేసిన ఆస్పత్రి సూపర్డెంట్,ఆర్ఎమ్ఓ,హాస్పిటల్ సిబ్బంది కి క్రెడిట్ దక్కుతుందని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే పెద్దపల్లి ఆసుపత్రి ఇంత మంచి వైద్య సేవలు అందించడానికి మొదటి స్థానం రావడానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు 2024 డిసెంబర్ నెలలో పెద్దపల్లి జిల్లాకి విచ్చేసిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆస్పత్రిని 50 పడకల నుండి 100 పడకలకు ఆధునీకరణ కోసం రూ. 52 కోట్లు మంజూరు చేయడం జరిగిందని రాబోయే జనవరి నుండి ఫిబ్రవరి మనకు ఆస్పత్రిను కూడా ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు. ఈరోజు ఆసుపత్రి సందర్శనలో భాగంగా ఆసుపత్రికి వచ్చే జనాలను చూస్తే ఆసుపత్రిలో ఏవిధంగా వైద్య సేవలు అందుతున్నాయో ఇదే నిదర్శనమని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రి మనందరి ఆసుపత్రి ఆసుపత్రిలో జరిగే వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సీఎం కార్యాలయం నుండి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కార్యాలయం నుండి మన ప్రభుత్వాసుపత్రిలో జరిగే సర్జరీలు వైద్య సేవలు గురించి రోజురోజువారిగా రిపోర్టు ఇవ్వాలని కోరారు. మన పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఎలా వైద్య సేవలు అందుతున్నాయో ఇదే నిదర్శమని అన్నారు. మన ఆసుపత్రిలో జరిగే వైద్య సేవలను రాష్ట్రంలో ఇతర జిల్లాల్లో కూడా వైద్య సేవలు అమలు చేసే విధంగా ప్రయత్నం చేయాలని ప్రభుత్వంలో ఉన్న పెద్దలు భావిస్తున్నారంటే మనందరికీ గర్వకారణం అలాగే ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యసేవలు వినియోగించుకోవాలని ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్, హాస్పిటల్ అధికారులు, వైద్యులు, జిల్లా గ్రంథాలయం చెర్మన్,పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్లు, పట్టణ కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రత తొలగింపులో రాజకీయ కక్షసాధింపు: కంచర్ల రవి గౌడ్ ఆరోపణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 28, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రభుత్వం విమర్శలను సహించలేక ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, గురుకుల విద్యాసంస్థల్లో అవినీతి ఆరోపణలు, మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులు, పోక్సో కేసుల్లో ప్రభుత్వ వైఫల్యాలపై ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నిరంతరం ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై ఆయన గళం విప్పుతున్నందుకే రాజకీయంగా ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు కల్పించిన భద్రతను తగ్గిస్తూ ప్రభుత్వం నోటీసులు జారీ చేయగా, ఆయన హైకోర్టును ఆశ్రయించిన అనంతరం భద్రతను తగ్గించవద్దని న్యాయస్థానం సూచించినప్పటికీ, ప్రభుత్వం కుట్రపూరితంగా ఆయనకు కేటాయించిన బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని వెనక్కి తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కంచర్ల రవి గౌడ్ పేర్కొన్నారు. అలాగే, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సతీమణి లక్ష్మీబాయికి పదవీ విరమణకు స్వల్ప కాలమే మిగిలి ఉన్నప్పటికీ ప్రాధాన్యతలేని పోస్టుకు బదిలీ చేయడం కూడా రాజకీయ వేధింపుల్లో భాగమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత స్థాయికి దిగజారి వ్యాఖ్యలు చేయడం తగదని, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి నాయకుడికి ఉంటుందని అన్నారు.విమర్శలను ఎదుర్కోలేక భద్రతను తొలగించడం, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్న కంచర్ల రవి గౌడ్, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు వెంటనే పూర్తి భద్రతను పునరుద్ధరించాలని, ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలను కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు బల్యాల ప్రవీణ్, శశి, శివ, అబ్బి, అభిరుద్, పవన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాపై బీఆర్ఎస్ ఫైర్

-సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ చేపట్టాలి
-కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 28:



హైడ్రా వ్యవహారంపై బీఆర్ఎస్ ప్రభుత్వం మీద మరోసారి విమర్శలు గుప్పించింది. పేట్ బషీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్.. హైడ్రా కమిషనర్ వ్యవహార శైలిపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలను స్వాగతించారు. కమిషనర్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశించడం అధర్మంపై ధర్మం సాధించిన విజయమని వ్యాఖ్యానించారు. పేదల తరఫున బీఆర్ఎస్ చేసిన పోరాటానికి ఈ పరిణామం న్యాయం చేసినట్లుగా భావిస్తున్నామని అన్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం దురాక్రమ పాలన సాగించిందని ఆరోపించిన ఆయన.. విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలవాల్సిన వ్యవస్థనే ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. హైడ్రా మున్సిపల్ శాఖ పరిధిలో పనిచేస్తున్నందున హైకోర్టు తాజా వ్యాఖ్యల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా కొనసాగేందుకు నైతిక హక్కు కోల్పోయారని విమర్శించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యతతో రాజీనామా చేసినట్లే ముఖ్యమంత్రి కూడా మున్సిపల్ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా ప్రజలకు మేలు చేసిన దానికంటే నష్టం ఎక్కువ చేసిందని, నచ్చిన వారికి నజరానా.. నచ్చని వారికి జరిమానా అన్నట్లుగా వ్యవస్థను నడిపిస్తున్నారని ఆరోపించారు. హైకోర్టుకు క్షమాపణ చెప్పిన హైడ్రా కమిషనర్‌ను తొలగించాలని కోర్టు ఆదేశించిన తర్వాత కూడా ఆయన తన చర్యలను సమర్థించుకోవడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయవ్యవస్థను గౌరవిస్తుందా.. లేక వ్యక్తుల తప్పులను సమర్థిస్తుందా అన్న విషయాన్ని స్పష్టం చేయాలని కోరారు. బుల్డోజర్ పాలన కొనసాగించాలా.. లేక చట్టబద్ధమైన పాలన వైపు వెళ్లాలా అనేది ప్రభుత్వం నిర్ణయించుకోవాలని సూచించారు. హైడ్రా వ్యవస్థ పేద, మధ్యతరగతి ప్రజలకు హైడ్రోజన్ బాంబులా మారిందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామని ఇప్పటికే ప్రకటించారని గుర్తుచేశారు. కమిషనర్ మారినా ప్రభుత్వ వైఖరి మారకపోతే పరిస్థితుల్లో మార్పు ఉండదని, హైడ్రాకు మరిన్ని అధికారాలు కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు చేస్తున్నారని, ప్రజలు ఇప్పుడు వాటిని అర్థం చేసుకుంటున్నారని అన్నారు. హైడ్రా వ్యవహారంపై సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున అధికారికంగా డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## మహిళలు వృత్తి విధ్యా కోర్స్ లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి





-జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 28

సింగరేణి కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో 3 నెలల పాటు బాబుక్యాంప్ పోస్ట్ ఆఫీస్ మహిళలకు ఉచిత టైలరింగ్, ఎంసి క్వార్టర్స్ సుజాత నగర్ మహిళలకు ఉచిత మగ్గం వర్క్స్, ఎన్‌కే నగర్ మహిళలకు ఉచిత బ్యూటీషియన్ శిక్షణా తరగతులను మంగళవారం నాడు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ం సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ం సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల కుటుంబ మహిళలు, ప్రాజెక్టు ప్రభావిత పరిసర ప్రాంత మహిళలు ఆర్థికముగా ఎదిగి ఉపాధి పొందాలని, కావున సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులను నిర్వహిస్తున్నామని దీనిని సక్రమంగా ఉపయోగించుకొని, క్రమం తప్పకుండా హాజరై, కోర్సు పూర్తి చేసి మంచి శిక్షణ పొంది వృద్ధిలోకి రావాలని కోరారు.

ఇందులో భాగంగా ఈ రోజు బాబుక్యాంప్, పోస్ట్ ఆఫీస్ మహిళలకు ఉచిత టైలరింగ్, ఎంసి క్వార్టర్స్, సుజాత నగర్ మహిళలకు ఉచిత మగ్గం వర్క్స్, ఎన్‌కే నగర్ మహిళలకు ఉచిత బ్యూటీషియన్ శిక్షణా తరగతులను ప్రారంభించుకుంటున్నామని, 3 నెలల పాటు నిర్వహించే ఈ ఉచిత వృత్తి శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ముఖ్యంగా ఈ యొక్క వృత్తి విద్యా కోర్సులు శ్రద్దగా నేర్చుకోవాలని కోరారు. ఈ వృత్తి శిక్షణ అనంతరం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు " ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ- హైదరాబాద్" వారిచే సర్టిఫికెట్లు కూడా అందచేయబడునని, ఈ వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకున్న మహిళలు తాము నేర్చుకున్న వృత్తి శిక్షణ ద్వారా యూనిట్లను నెలకొల్పుకొని తమతో పాటు మరికొందరికి జీవనోపాధి కల్పించాలని, అదే విధముగా తాము తయారు చేసిన వాటిని హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ నందు స్టాల్స్ ఏర్పాటుచేసుకొని విక్రయించేందుకు కూడా సింగరేణి సంస్థ సహాయం చేస్తుంది అని తెలిపారు. అనంతరం



2024-25 సంవత్సరం లో వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ం సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, డివై.పిఎం కే.శివ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, సేవా కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవాసెక్రెటరీ మాధవీ స్వర్ణ లత, సేవా కో-ఆర్డినేటర్లు మునీలా, పుష్ప, రమాదేవి, అరుణ, పద్మావతి, దీప శిక్షకులు ఇతర సేవా సభ్యులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పుకు స్వాగతం

-పాలాభిషేకంతో బీఆర్ఎస్ నేతల హర్షం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 28:

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను పదవి నుంచి తప్పించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ బీఆర్ఎస్ నాయకులు పేట్‌బషీరాబాద్‌లో హైకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట హైకోర్టు తీర్పుకు ప్రతీకాత్మకంగా పాలాభిషేకం నిర్వహించి న్యాయవ్యవస్థకు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొంటూ న్యాయస్థానానికి తమ గౌరవాన్ని తెలియజేశారు. హైడ్రా వ్యవహారంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్య విలువలను కాపాడే దిశగా కీలకమైన పరిణామమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం అనంతరం న్యాయవ్యవస్థకు మద్దతుగా నినాదాలు చేస్తూ తమ సంఘీభావాన్ని ప్రకటించారు..

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 28, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుల సమర్థ దర్యాప్తు, వేగవంతమైన కోర్టు విచారణతో పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన బుర్లా చంద్రశేఖర్‌పై బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అప్పటి డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడంతో పాటు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.విచారణ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ అధికారులు 15 మంది సాక్షులను ప్రవేశపెట్టగా, ప్రభుత్వ న్యాయవాది రజినీకాంత్ బలమైన వాదనలు వినిపించారు. శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్ నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.పోక్సో కేసుల్లో జిల్లా పోలీసులు సమర్థవంతమైన దర్యాప్తు, ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడిన వారిని చట్టం ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టదని హెచ్చరించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రస్తుత డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజినీకాంత్, కోర్టు మానిటరింగ్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు.

## ప్రకృతి పరిరక్షణకు మొక్కలే రక్షణ కవచం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జూలై 28:



ప్రకృతి పరిరక్షణకు మొక్కలే రక్షణ కవచం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. సామాజికవేత్త అల్లాడి మహేష్ గుప్తా ఆధ్వర్యంలో కాలనీ యువతతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సామాజికవేత్త అల్లాడి మహేష్ గుప్తా అన్నారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ యువతతో కలిసి పలు రకాల మొక్కలను నాటారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని ఆయన సూచించారు. మొక్కల పెంపకం వల్ల భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందుతుందని పేర్కొన్నారు. "ఒక్క మొక్క నేడు.. పచ్చని భవిష్యత్తు రేపు" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు సుమన్, సుబ్బరాజు గుప్త తదితరులు పాల్గొన్నారు.

## మేరా యువ భారత్, ఆధ్వర్యంలో నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ అనే అంశం మీద 8 రకాల పోటీలు





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 28

భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు మేరా యువ భారత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం 31-07-2026 రోజు జిల్లాస్థాయిలో నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ అనే అంశం మీద 8 రకాల పోటీలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లో నిర్వహించబడుతాయి. ఈ జిల్లా స్థాయి పోటీలలో 15 నుండి 29 సంవత్సరముల లోపు యువతీ యువకులు పాల్గొనవచ్చును. ఈ కార్యక్రమంలో కవిత్వము, పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, ఉపన్యాస పోటీలు, గ్రూపు డాన్స్, గ్రూప్ సాంగ్, షార్ట్ ఫిలిం లేదా రీల్, స్కిట్ నిర్వహించబడతాయి. జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించిన వారికి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఆసక్తి కలిగిన యువతీ యువకులు డైరెక్టుగా ఉదయం 9:45 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లో పాల్గొనగలరని తెలియజేయనైనది.

## వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

-రికార్డులు, పెండింగ్ కేసులు, భద్రతా ఏర్పాట్ల పరిశీలన
-ప్రజల ఫిర్యాదులపై పారదర్శక విచారణకు ఆదేశం

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూలై 28 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను మంగళవారం అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా స్టేషన్‌లోని రికార్డులు, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేసు డైరీలు, పెండింగ్ కేసుల పురోగతి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే స్టేషన్‌లోని లాకప్ గదులు, ఆయుధాల భద్రత, పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. అనంతరం వెల్దుర్తి ఎస్ఐ కరుణాకర్ రెడ్డితో పాటు పోలీసు సిబ్బందితో సమావేశమై వారి విధుల నిర్వహణ, పనితీరును సమీక్షించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని, విధి నిర్వహణలో పాటించాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్వీకరించి నిష్పాక్షికంగా, పారదర్శకంగా విచారణ జరపాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాలానికి అనుగుణంగా కూరగాయల సాగు.. మారుపాక రైతుకు కలెక్టర్ ప్రశంసలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 28, తెలంగాణ పత్రిక



ఎల్ నినో ప్రభావం, తగ్గుతున్న వర్షపాతం నేపథ్యంలో వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన రైతు చెరుకు తిరుపతి వరికి బదులుగా 30 గుంటల్లో బీరకాయ, కాకరకాయ, బెండకాయ, గోరుచిక్కుడు, సొరకాయ, మెంతికూర వంటి ఆరు రకాల కూరగాయలను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.రైతు నేస్తం కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రైతు పొలాన్ని సందర్శించి సాగు విధానాన్ని పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తక్కువ నీటితో కూరగాయలు, ఆరుతడి పంటలు సాగు చేయడం రైతులకు లాభదాయకమని ఆయన పేర్కొన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగంతో మరింత మెరుగైన ఆదాయం పొందవచ్చని సూచించారు. ఇతర రైతులు కూడా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి సారించాలని, ఉద్యానవన శాఖ అందించే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## వృక్షో రక్షతి రక్షితః ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం ప్రకృతిని పరిరక్షిద్దాం

-పిల్లలను ఎలా జాగ్రత్తగా పెంచుతామో ,మొక్కలను అలాగే జాగ్రత్తగా పెంచాలి. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపలి నియోజకవర్గం జూలై 28.





శ్రీ సనాతన ఆయుర్వేద మరియు శ్రీ సరస్వతి దేవి అనురాగధార ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో కొండాపూర్ గ్రీన్ గార్డియన్స్ పేరుతో ప్రతి కమ్యూనిటీ మరియు ప్రతి కాలనీలో మొక్కలు నాటాలనే సదుద్దేశంతో మసీద్ బండ క్యామ్లాట్ లేఅవుట్ పార్క్ వద్ద నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో 8 వ రాష్ట్ర బెటాలియన్ కమాండెంట్ ఎస్పీ రామకృష్ణ , డీఎస్పీ రాంబాబు తో కలిసి మొక్కలు నాటడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అందరూ పెద్ద పెద్ద నిర్మాణాలు చేపడుతూ అంతా కాంక్రీట్ అడవిలా మారుతుందని ఇలాంటి తరుణంలో, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని ప్రతి కమ్యూనిటీ, ప్రతి కాలనీ లో మొక్కలు నాటాలనే లక్ష్యంతో నేడు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు శ్రీ సనాతన ఆయుర్వేద, శ్రీ సరస్వతి దేవి అనురాగధార ఫౌండేషన్ లకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, చెట్లు ప్రకృతికి ప్రాణాధారం అని, పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిస్తూ, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు వాటిని కాపాడటం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పచ్చదనం కొరకు అమ్మ పేరుతో ఒక చెట్టు నాటే కార్యక్రమం, పరిసరాల శుభ్రత కొరకు స్వచ్ఛ భారత్ ఎలా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, అదే స్ఫూర్తితో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సనాతన ఆయుర్వేద చైర్మన్ లక్ష్మీ ,శివాజీ యువసేన అధ్యక్షుడు యోగేష్ ప్రభు, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి పద్మ, రెడ్ క్రాస్ యూత్ కన్వీనర్ మణిదీప్, వర్టికల్ వరల్డ్ ఫౌండర్ సుకుమార్ దాస్, భాగ్యనగర్ బిజీవైం స్పోక్స్ పర్సన్ నవీన్ కుమార్ ,సిద్దిపేట యూత్ అధ్యక్షులు అనూప్ కుమార్,పవన్ శర్మ,మేరీ, జ్యోతి ,మీనమ్మ, కల్పన, మసీద్ బండ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు,

## కళాశాల వసతిగృహం కోసం విద్యార్థుల మహా ధర్నా

-డీఎస్ఎఫ్ఐ ఆధ్వర్యం లో రాస్తారోకో, పోలీసుల అడ్డగింపు

గూడూరు మండల ప్రతినిధి:- జులై 28. (తెలంగాణ పత్రిక):-







మహబూబాబాద్ జిల్లా, స్థానిక గూడూరు మండల కేంద్రంలో కళాశాల వసతి గృహం కోసం భారీ ధర్నాను, డిఎస్ఎఫ్ఐ. మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చింటూ, చరణ్ ఆధ్వర్యంలో జరగగా, డి ఎస్ ఎఫ్ ఐ. రాష్ట్ర నాయకుడు బానోత్ దేవేందర్ అతిథిగా హాజరైనారు. తదానంతరం ఆయన మాట్లాడుతూ... కళాశాల వసతి గృహ ఏర్పాటు చేయకపోతే? మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ క్యాంప్ ఆపీసును ముట్టడిస్తామని బానోత్ దేవేందర్ హెచ్చరించారు. పెద్దగుడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల వసతిగృహం (హాస్టల్) వెంటనే ఏర్పాటు చేయాలని, డీఎస్ఎఫ్ఐ. ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఆందోళన ను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ, విద్యార్థులు తమ డిమాండ్ల పై వెనక్కి తగ్గేదేలేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. పెద్దగుడూరు ప్రాంత విద్యార్థులు హాస్టల్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పేద, గ్రామీణ విద్యార్థులు ఉన్నతవిద్యను కొనసాగించాలంటే ప్రభుత్వం తక్షణమే కళాశాల వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి హాస్టల్ ఏర్పాటు చేయకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని, విద్యార్థుల హక్కుల కోసం డీఎస్ఎఫ్ఐ రాజీ లేకుండా పోరాటం కొనసాగిస్తుందని బానోత్ దేవేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే డీఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు చింటూ, మండల కార్యదర్శి చరణ్, విద్యార్థులు, డీఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భరత్ ,ప్రకాష్, మోహన్, వినయ్, సంజయ్, అజయ్, అఖిల్, నవీన్, గణేష్, తిరుపతి, బాలాజీ, అశోక్, అన్వేష్, శ్రీకాంత్, సాగర్, పాల్గొన్నారు.

## వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 28, తెలంగాణ పత్రిక





ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రైతు నేస్తం 100వ ఎపిసోడ్ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వేములవాడ అర్బన్ మండలం మారుపాక రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ ఆరుతడి, ఉద్యానవన పంటలు, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. పంట మార్పిడి విధానాలు పాటించి, నేల స్వభావం, నీటి లభ్యత, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు సాగు చేయాలని తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు రైతులకు చేరుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే 36 శాతం వర్షపాతం తగ్గిందని, భూగర్భ జలాలు క్షీణిస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో వరి సాగుకు బదులుగా ఆయిల్ పామ్, రాగులు, సజ్జలు, కొర్రలు, జొన్నలు, నువ్వులు, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే జల సంరక్షణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి నీటి బొట్టును ఆదా చేయాలని సూచించిన కలెక్టర్, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆత్మ కమిటీ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సాయి కుమార్, తహసీల్దార్ జయంత్ కుమార్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి


తెలంగాణ పత్రిక, కరీంనగర్, జూలై 28:



పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని పార్లమెంట్ కోఆర్డినేటర్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సూచించారు. ప్రతి బూత్ స్థాయిలో ప్రక్రియను పర్యవేక్షిస్తూ, అందిన ఎన్యుమరేషన్ దరఖాస్తులను 100 శాతం డిజిటలైజేషన్ చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎస్ఐఆర్ ఓటరు మ్యాపింగ్ ప్రక్రియపై పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్, మానకొండూరు, కరీంనగర్, చొప్పదండి, వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరుగుతున్న ప్రక్రియ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, పీసీసీ నియమించిన ఎస్ఐఆర్ కార్యక్రమం కోఆర్డినేటర్లతో సమావేశమై పనితీరును సమీక్షించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రతి బూత్ స్థాయిలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, వచ్చిన అన్ని ఎన్యుమరేషన్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కూన శ్రీశైలం గౌడ్ సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. స్థానిక నాయకత్వం, బూత్ స్థాయి కార్యకర్తలు, పీసీసీ నియమించిన కోఆర్డినేటర్లు సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలో నిరంతర పర్యవేక్షణతో ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్, ఎస్ఐఆర్ కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ సంతోష్ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, అసెంబ్లీ కోఆర్డినేటర్లు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వెంకట్ రమణ, గిరి కొండల్ రెడ్డి, ఫక్రుద్దీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైసంపల్లి లో బాల వికాస మంచినీటి శుద్ధి కేంద్రం పున : ప్రారంభం

నంగునూరు, జూలై 28(తెలంగాణ పత్రిక):





సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మైసంపల్లి గ్రామంలో బాల వికాస మంచినీటి శుద్ధి కేంద్రాన్ని మంగళవారం పునః ప్రారంభించారు. అయిదు సంవత్సరాల నుంచి మూతపడిన మంచినీటి శుద్ధి ప్లాంట్ విషయాన్ని గ్రామ సర్పంచ్ సోమిరెడ్డి నరేశ్ రెడ్డి, మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో హరీశ్ రావు బాల వికాస సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. మంచినీటి శుద్ధి కేంద్రానికి మరమ్మతులు చేసి గ్రామ ప్రజల భాగస్వామ్యంతో మంగళవారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోమిరెడ్డి నరేశ్ రెడ్డి మాట్లాడుతూ మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించడంతో గ్రామ ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్లి మంచి నీళ్లు తెచ్చుకునే ఇబ్బందులు తొలగిపోయాయని తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్ రావుకు, బాల వికాస సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే హరీశ్ రావు స్ఫూర్తితో మంచినీటి శుద్ధి కేంద్రంలో సభ్యత్వం పొందిన వారికి స్వంత ఖర్చులతో ఉచితంగా మంచినీటి క్యాన్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల వికాస మంచినీటి శుద్ధి కేంద్రం కార్యక్రమ అధికారి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ పాల కవర్గం, గ్రామస్తులు ,బాల వికాస ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తికి జాతీయ గుర్తింపు

–గుడికందుల పద్మకు "శ్రీ విశ్వకర్మ జాతీయ అవార్డు"

నంగునూరు, జూలై 28(తెలంగాణ పత్రిక):



అంకితభావంతో మహిళా సాధికారతకు కృషి చేసి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, సమాజ సేవలకు గుర్తింపుగా సిద్ధిపేట జిల్లా నంగునూరుకు చెందిన సామాజిక కార్యకర్త గుడికందుల పద్మ ప్రతిష్మాత్మక "శ్రీ విశ్వకర్మ జాతీయ అవార్డు" అందుకోవడం ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. సేవను లక్ష్యంగా చేసుకుని నిశ్శబ్దంగా పనిచేసే వ్యక్తులకు జాతీయ స్థాయిలో లభించే గుర్తింపు అరుదైనదే. అలాంటి గుర్తింపును పద్మ అందుకోవడం ఆమె సామాజిక సేవా ప్రయాణానికి మరో మైలురాయిగా భావిస్తున్నారు. హైదరాబాద్‌లో బాగ్‌లింగం పల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ పశ్చిమ భారతదేశ సదస్సు సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ సంయుక్తంగా పద్మను సన్మానించి అవార్డును అందజేశారు. గుడికందుల పద్మ సామాజిక సేవా రంగంలో ఎన్నో సంవత్సరాలుగా చురుకుగా పని చేస్తున్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆమెతో కలిసి పనిచేసినవారు చెబుతున్నారు. మహిళల్లో విద్య, స్వయం ఉపాధి, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు చేపట్టిన కార్యక్రమాలు ఆమెకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, సామాజిక చైతన్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం వంటి అంశాలు ఆమె సేవల్లో ప్రధానంగా నిలిచాయి. అవార్డు ప్రదానోత్సవంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, సమాజానికి సేవ చేస్తున్న వ్యక్తులను గుర్తించి గౌరవించడం ద్వారా మరింత మంది సేవా కార్యక్రమాల వైపు ఆకర్షితులవుతారని అన్నారు. అవార్డులు వ్యక్తిగత విజయాలకు మాత్రమే కాకుండా సమాజాభివృద్ధి కోసం పనిచేసే వారికి ప్రోత్సాహంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజంలో మార్పు తీసుకు రావడంలో సేవాభావంతో పనిచేసే వ్యక్తుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న వ్యక్తులను వెలుగులోకి తీసుకురావడం అకాడమీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల మన్ననలు పొందిన సేవకులకు ఇలాంటి జాతీయ పురస్కారాలు దక్కుతాయని చెప్పారు.వారి సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. నల్లా రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సామాజిక సేవకులు, సాహితీ వేత్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విద్య, సాహిత్యం, సామాజిక సేవ, ప్రజా సంక్షేమం వంటి విభిన్న రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పలువురిని జాతీయ అవార్డులతో సత్కరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గుడికందుల పద్మకు జాతీయ స్థాయి అవార్డు లభించడం నంగునూరు ప్రాంత ప్రజల్లో ఆనందాన్ని నింపింది. స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు ఆమెకు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎదిగి సమాజ సేవలో గుర్తింపు పొందడం యువతకు, ముఖ్యంగా మహిళలకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. సమాజంలో మార్పు కోసం నిశ్శబ్దంగా కృషి చేసే వ్యక్తుల సేవలు చాలా సందర్భాల్లో వెలుగులోకి రావు. అలాంటి సేవకులకు జాతీయ స్థాయిలో లభించే గుర్తింపు వారి కృషికి సముచిత గౌరవాన్ని అందిస్తుంది. గుడికందుల పద్మకు లభించిన "శ్రీ విశ్వకర్మ జాతీయ అవార్డు" ఆమె వ్యక్తిగత విజయమే కాదు. సమాజ సేవ పట్ల ఉన్న అంకితభావానికి లభించిన గౌరవంగా నిలిచింది. ఈ పురస్కారం భవిష్యత్తులో మరింత విస్తృతంగా ప్రజాసేవ కార్యక్రమాలను కొనసాగించేందుకు ఆమెకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మూగ, చెవిటి యువకుడు అదృశ్యం.. ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల వేడుకోలు

–మాసాయిపేట మండలం వెనుకతాండాకు చెందిన మాలోత్ చింటు కోసం చేగుంట పోలీసులు గాలింపు చేపట్టారు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 28 (తెలంగాణ పత్రిక):

మాసాయిపేట మండలం నడిమిటాండా పరిధిలోని వెనుకతాండాకు చెందిన మాలోత్ చింటు (19) జూలై 27 సాయంత్రం నుంచి కనిపించకుండా పోయాడు. పుట్టుకతోనే మూగ, చెవిటి, మానసిక వైకల్యం ఉన్న చింటు పెద్ద శివునూరు బస్‌స్టాండ్ వద్ద దిగిన అనంతరం అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుమారుడు ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి పిల్లాదు చేగుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన చేగుంట పోలీస్ స్టేషన్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మాలోత్ చింటు ఆచూకీ తెలిసిన వారు వెంటనే చేగుంట పోలీస్ స్టేషన్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యులు తమ కుమారుడు క్షేమంగా తిరిగి రావాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఈ నెల 31 న పదవి విరమణ పొందుతున్న ఏరియా జీఎం షాలెమ్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 28





కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలెమ్ రాజు ఈ నెల 31 న పదవి విరమణ పొందుతున్న సందర్భంగా 28.07.2026 (మంగళ వారం)న వికేసిఎం ఏరియా స్టోర్స్ పీవో ఆఫీస్ నందు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అధికారులు, ఉద్యోగులు ,కార్మిక సంఘ నాయకులు పాల్గొని జీఎం షాలెమ్ రాజు కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి పెంపు , భద్రత ప్రమాణాల అమలులో షాలెమ్ రాజు అందించిన సేవలు విశేషమని కొనియాడారు . ఉద్యోగుల సమస్యల పరిష్కారం లో సానుకూల దృక్పదం తో వ్యవహరిస్తూ యజమాన్యం కార్మికులకు సమన్వయాన్ని పెంపొందించడం లో ఆయన కీలక పాత్ర పోషించారని అధికారులు తెలిపారు. పదవి విరమణ అనంతరం కూడా షాలెమ్ రాజు సంపూర్ణ ఆయురారోగ్యలతో ఆనందంగా జీవించాలని భావించారు. ఈ కార్యక్రమం లో వికేసిఎం ప్రాజెక్టు ఆఫీసర్ ఎంవి నరసింహారావు ,మేనేజర్ మురళి ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ ప్రాజెక్టు ఇంజనీర్ హరి ప్రసాద్ , ఏఐటి యూసి ఫిట్ సెక్రెటరీ ఎంఆర్‌కే ప్రసాద్ , ఐఎన్టీయుసి ఫిట్ సెక్రెటరీ గోపు కుమార్ వెల్ఫేర్ అఫిసర్ విక్టర్ ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు .

## స్పోర్ట్స్ కోటాలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు

–సాధించిన గట్ల మల్యాల విద్యార్థిని షణ్ముఖ ప్రియ

నంగునూరు, జూలై 28(తెలంగాణ పత్రిక) :



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బానోతు షణ్ముఖప్రియ స్పోర్ట్స్ కోటాలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. స్పోర్ట్స్ కోటాలో సీటు సాధించడం అత్యంత ప్రతిభ, కృషి, క్రమశిక్షణకు నిదర్శనమని విద్యావేత్తలు పేర్కొన్నారు. ఈ విజయంతో ప్రస్తుత విద్యా సంవత్సరంలో గట్ల మల్యాల ఉన్నత పాఠశాల నుంచి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థుల సంఖ్య ఐదుకు చేరింది. ప్రధానోపాధ్యాయులు మాదాసి రమేశ్ మాట్లాడుతూ షణ్ముఖ ప్రియ సాధించిన విజయం పాఠశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు. క్రీడలతో పాటు విద్యలోనూ రాణిస్తూ స్పోర్ట్స్ కోటాలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం గొప్ప విజయమని పేర్కొన్నారు. విద్యార్థినిని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన వ్యాయామ ఉపాధ్యాయులు దర్శనాల రాజ్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ సర్పంచి ఇంగ నరేశ్, ఉపసర్పంచ్ తిప్పని శ్రీనివాస్, ఏఎపీసీ చైర్మన్ తిరుమలతో, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. షణ్ముఖ ప్రియ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే అత్యున్నత విజయాలను సాధించగలరనే విషయాన్ని షణ్ముఖ ప్రియ నిరూపించిందని గ్రామస్తులు, ఉపాధ్యాయులు కొనియాడారు. ఆమె విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి: జిల్లా ఎస్పీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 28, తెలంగాణ పత్రిక






వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మంగళవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ, స్టేషన్‌లోని రికార్డులు, క్రైమ్ రిజిస్టర్లు, ఆర్మ్ రూమ్, లాకప్, పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. అనంత రం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం అందేలా ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించాలని, కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ పరిసరాల్లో విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేయాలని, ట్రాఫిక్ నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, పేకాట, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీ అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ వీరప్రసాద్, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో కలిసి ఎస్పీ మొక్కలు నాటారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత

– జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, జూలై 28 (తెలంగాణ పత్రిక):



సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఘనవ్యర్థాల నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలని చెత్తను నాలుగు రకాలుగా వర్గీకరించే విధానంపై ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యతతో పని చేయాలనీ అధికారులుకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. మంగళవారం కోరుట్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లకు ఎల్‌నినో ప్రభావం ప్రత్యామ్నాయ పంటల సాగు గ్రామీణ పారిశుద్ధ్యం ఘన వ్యర్థాల నిర్వహణ (వీబీజీఆర్ఏఎం) నిధుల వినియోగంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. ఇటీవల సిద్ధిపేట ఖమ్మం జిల్లాల్లో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ప్రారంభమయ్యాయని భవిష్యత్తులో జగిత్యాల జిల్లాలో కూడా ప్రత్యేక ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. రాబోయే నెల రోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తూ నిత్య చెత్త సేకరణ చెత్త వర్గీకరణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణచైతన్య ఎంపిడివో రామకృష్ణ సంబంధిత శాఖల అధికారులు సర్పంచ్ లు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు

-ఎస్.ఐ. ఆర్ నమోదులో యువకులు చురుకుగా పాల్గొనాలి నవత రెడ్డి.




తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూలై 28.

విద్యార్థులు తమ తల్లి తండ్రులు మరియు వారి బంధువులకు ఎస్.ఐ. ఆర్ నమోదులో సహకరించాలి. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.చందానగర్ డివిజన్ ప్రజ్ఞా డిగ్రీ అండ్ పి.జీ కాలేజ్ లో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఎస్.ఐ. ఆర్ అవగాహన కల్పించడం జరిగినది. చదువుకునే విద్యార్థులు ఓటు ఉన్న వారు ఎస్.ఐ. ఆర్ కార్యక్రమంలో ఓటు నమోదు చేసుకోవాలని,మరియు వారి తల్లితండ్రులకు,బంధువులకు ఫారం నింపడం లో సహాయ సహకారాలు అందించాలని.మీ ఓటు... మీ హక్కు.. మీ బాధ్యత అని ప్రతి ఒక్కరు గ్రహించాలని,భారత ఎన్నికల సంగం చేపట్టిన ఎస్.ఐ. ఆర్ కార్యక్రమంలో అర్హులైన ఓటరు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా ధ్రువికరించుకోవలని,ఇతరులకు కూడా సహకరించాలని,ఓటు హక్కు కలిగి ఉంటేనే ప్రజాసౌమ్యం పరిరక్షణలో, సమాజంలో గౌరవ మర్యాదలు ఉంటాయి అని,అందుకే ప్రతి ఒక్కరు ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంన్నీ విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి రాజు, చందర్ రావు,సలీం,శభన బేగం, శ్రీనివాస్(బాబులు),నగేష్ రెడ్డి,వంశీ రెడ్డి,జె.వీ.రావు అనంత రెడ్డి,అంజి యాదవ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జిగా బర్కుటం తిరుపతి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 28



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో ఎమ్మార్పీఎస్ వాటి అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణంలో భాగంగా గంభీరావు పేట మండల ఇన్చార్జిగా బరుకుటం తిరుపతి మాదిగను జిల్లా ఇన్చార్జ్ పుట్ట రవి మాదిగ నియమించారు నూతనంగా నియమింపబడ్డా తిరుపతి మాట్లాడుతూ రానున్న రోజులలో మాదిగ మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్ అందే విధంగా చదువుకున్న విద్యార్థులను ఉద్యమంలో పాలుపంచుకునే విధంగా కృషి చేస్తానని సామాజిక ఉద్యమాల పితామహుడు మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తూ జాతిని ఐక్యం చేయడానికి తోడ్పడతాడని బరుకుటం తిరుపతి మాదిగ తెలిపారు.

# నేడే కొండగట్టు మహా గిరి ప్రదక్షిణ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 28, తెలంగాణ పత్రిక

రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలనే మహా సంకల్పంతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నేడు ఉదయం 5 గంటలకు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో మహా గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మబోయిన సువీన్ యాదవ్ కోరారు.

# పేద విద్యార్థులే హాస్టల్లో చదువుతారు

-చిన్న శంకరంపేట సర్పంచ్ కంజర్లచంద్రశేఖర్

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూలై 28



పేద విద్యార్థులకు నోటు పుస్తకాలతో పాటు ఇతర సామాగ్రిని హాస్టల్ వార్డెన్ తులసిరాం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ అందించారు. మంగళవారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పేద విద్యార్థులు హాస్టల్లో ఉంటూ ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు.

## ఆపదలో ఉన్న కుటుంబనికి అండగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సీతలే రమేష్ ఆర్థిక సహాయం అందజేత



కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 28..

కోటగిరి మండల కేంద్రానికి చెందిన పాల సావిత్రి భర్త పోశెట్టి లు ఈ నెల 19 న నిజామాబాద్ నుండి కోటగిరికి ద్విచక్ర వాహనం పై వస్తున్న సమయంలో మోస్రా గ్రామం వద్ద మినీ వ్యాన్ ఢీకొటాడంతో తీవ్ర గాయలపలైనారు.హుటా హుటిన అక్కడ ఉన్న స్థానికులు అంబులెన్సు కి సమాచారం అందించడంతో నిజామాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు. గాయాలు ఎక్కవగా కావడంతో నిజామాబాద్ లోని ప్రైవేట్ హోప్ హస్పెటల్ కి తరలించి అడ్మిట్ చేయడం జరిగిందన్నారు.అప్పటికే 2 లక్షల వరకు ఖర్చులు కావడంతో హాస్పెటల్ లో ఖర్చులకు వారి స్థోమత సరిపోకపోవడంతో స్థానికులు ఫోన్ పే ల ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. ఇంతోలో మళ్ళీ ఆర్థికం కోసం స్వచ్ఛంద సేవ నాయకులు డాక్టర్ సీతలే రమేష్ కు సమాచారం ఇవ్వడంతో అయన వాట్సాప్ స్టేటస్లో వివరాలను పెట్టడంతో ఫోన్ పే ద్వారా 24 వేల రూపాయలు సమీకరించడం జరిగిందన్నారు .ఇంతలో పాల సావిత్రి చికిత్స పొందుతు ఈ నేల 26 నాడు చనిపోవడంతో ఆమె వైద్యం కోసం సమాకూర్చిన డబ్బు మొత్తాన్ని సావిత్రి కుటుంబ సభ్యులైన ఆమె భర్త పాల పోశెట్టి పిల్లలకు అందజేయడం జరిగిందన్నారు. మృతురాలు కుటుంబ సభ్యులు డాక్టర్ సీతలే రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పందిముక్కుల సాయిలు, దత్తు పటేల్, సున్నం రాజు, సుధాకర్ రెడ్డి పాల పోశెట్టి కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం



తెలంగాణ పత్రిక జూలై 28..

ఫ్రీ ప్రెమరీ పాఠశాల ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ అన్నారు.మంగళవారం మండల పరిధి చందంపేట గ్రామంలో ఫ్రీ ప్రైమరీ సెక్షన్ పాఠశాలను స్థానిక సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఫ్రీ ప్రైమరి స్కూల్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సిములు,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి ఇంచార్జ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఛలో నిజామాబాద్ జనసేన పార్టీ పోస్టర్ ఆవిష్కరణ

-ఆత్మీయ సమ్మేళన సమావేశం



జగిత్యాల, జూలై 28 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా నియోజకవర్గ స్థాయి జనసేన పార్టీ నాయకుల సమావేశం జగిత్యాల పట్టణంలోని శివసాయి ఫంక్షన్ హాల్లో జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బెక్కం జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మీసాల శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆగస్టు 8వ తేదీన జరగబోయే నిజామాబాద్ మహాసభ పార్లమెంటు స్థాయి జనసేన పార్టీ సమావేశం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. జగిత్యాల రాయికల్ మండల్ జనసేన పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడ జనసేన పార్టీ పోటీ చేస్తుందని జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాచరణ సిద్ధం చేశారని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గం నుండి బెక్కం జనార్ధన్ సట్టా సతీష్ బొల్లి రాము బత్తిని బాబు ఆకుల వెంకటేష్ మొగులోజీ విజయ బొమ్మడి పావని ఆర్మూర్ బాల్కొండ మెట్పల్లి కోరుట్ల జగిత్యాల్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వితరణ పెన్షన్ రద్దుకు ఉద్యమం ఉధృతం ఉపాధ్యాయ ఉద్యోగుల ఆందోళన

-వితరణ పెన్షన్ పథకం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగష్టు 23న "హైదరాబాద్ కు రండి"


ఆళ్లపల్లి జూలై 28 (తెలంగాణ పత్రిక)



ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో మర్కోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గోడపత్రిక ఆవిష్కరణ 2004 నుండి నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలులో ఉన్న వితరణ పెన్షన్ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సంఘం డిమాండ్ చేసింది.ఈ మేరకు మంగళవారం మర్కోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంఘం ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వితరణ పెన్షన్ పథకం వల్ల పదవీ విరమణ తర్వాత వచ్చే పెన్షన్ ప్రభుత్వం ఇస్తున్న ఆసరా పెన్షన్ కంటే తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ముసలితనంలో కూలి చేసుకుని బతకాల్సిన దుస్థితిని ఈ పథకం ఉద్యోగులకు తెచ్చిపెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వరంగల్ వేదికగా వితరణ పెన్షన్ పథకాన్ని రద్దు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.ఈ డిమాండ్‌తో జులై 11న భద్రాచలం నుండి ప్రారంభమైన ప్రజా జాగరణ బస్సు ర్యాలీ రాష్ట్రంలోని 33 జిల్లాల గుండా కొనసాగుతుందని తెలిపారు. ఈ ర్యాలీ ఆగష్టు 23న హైదరాబాద్‌లో "హైదరాబాద్ కు రండి"కార్యక్రమంతో ముగుస్తుందని చెప్పారు.వితరణ పెన్షన్ పథకం బాధితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సముదాయ ప్రధానోపాధ్యాయులు బాబూలాల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, రమేష్, చంద్రారావు, చిన్నేశ్వరావు, హథీరాం, లక్ష్మణ్ తో పాటు మండలంలోని పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ మహానంది అవార్డు గ్రహీత మురళి మాదిగకు ఘన సన్మానం

చిన్నశంకరంపేట, జూలై 28 ( తెలంగాణ పత్రిక):



హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో జాతీయ మహానంది అవార్డు అందుకున్న ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు మురళి మాదిగను చిన్నశంకర ంపేటలో బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో మురళి మాదిగకు శాలువా కప్పి, పూలమాల వేసి అభినందనలు తెలియజేశారు. గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం కోసం మురళి మాదిగ చేస్తున్న సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయమన్నారు. ఆయనకు భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు దక్కాలని ఆకాంక్షిస్తూ, సమాజ సేవలో ఆయనకు ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందని తెలిపారు. సన్మానానికి స్పందించిన మురళి మాదిగ మాట్లాడుతూ, తనపై చూపిన అభిమానానికి గడ్డం శ్రీనివాస్, పోగుల రాజు, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మురళి మాదిగ అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న జైలు భరో విజయవంతం చేయాలి

తెలంగాణ పత్రిక దమ్మపేట జులై 26:

దమ్మపేట:-ఎందరో స్వతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వతంత్రాన్ని నేడు కేంద్ర ప్రభుత్వం విదేశీ స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతుంది అని ఆ విధానాలను తిప్పికొడుతూ స్వతంత్ర్య స్ఫూర్తిని కాపాడుకుందాం అందుకు క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10న జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే పుల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మందలపల్లి సుందరయ్య భవన్లో సిఐటియు,రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నయా ఉదారవాద ఆర్థిక విధానాలను వేగంగా అమలు చేస్తూ కార్మిక హక్కులను కాలు రాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్ల అమలు ద్వారా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచే అవకాశం కల్పించారని, ఉద్యోగ భద్రతను బలహీనపరిచారని సమ్మె హక్కు పై ఆంక్షలు విధించారు అని విమర్శించారు. కార్మిక సంఘాల






గుర్తింపు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కఠిన తరం చేసి హైర్ అండ్ ఫైర్ విధానంతో కార్మికులను ఎలాంటి నోటీసు లేకుండా తొలగించే పరిస్థితి తీసుకువచ్చారని చెప్పారు. ఈ లేబర్ కోడ్లలను పూర్తిగా ఉపసంహరించుకునే వరకు పోరాటాన్ని కొనసాగించాలని అన్నారు. వ్యవసాయ రంగంపై కూడా కేంద్రం విధానాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. ధనిక దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల కారణంగా విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు తక్కువ సుంకాలతో దేశంలోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. క్విట్ ఇండియా ఉద్యమం దేశాన్ని విదేశీ పాలన నుంచి విముక్తి చేసినట్టే నేడు కార్పొరేట్ ఆధిపత్యం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటమే మార్గమని అందుకు ఆగస్టు పదిన నిర్వహించే రాష్ట్రవ్యాపిత జైలు భరో కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు, రైతులు, కష్టజీవులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిల్లి నాయుడు, రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎం రామ్మోహన్రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ లక్ష్మీనారాయణ,మోరంపూడి శ్రీనివాసరావు,సత్యవతి జ్యోతి జయ విజయలక్ష్మి శారద అరుణ మల్లేశ్వరి శ్రీదేవి రాములమ్మ రామలక్ష్మి, కొప్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పొంగిపొర్లుతున్న వనదుర్గా ప్రాజెక్టు

-నిండుకుండలా ఆనకట్ట

-హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

పాపన్నపేట, జూలై 28:(తెలంగాణ పత్రిక)

వనదుర్గా ఘణపురం ఆనకట్ట ప్రాజెక్టు పొంగిపొర్లుతోంది. మంజీరా నది పాయలు పరవళ్ళు తొక్కుతున్నాయి. రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం ముందు నుంచి గంగమ్మ పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తోంది. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు, ఎగువన నుంచి వరద వస్తుండడంతో 30 శతకోటి ఘనపుట్టడుగుల ఆనకట్ట పూర్తిగా నిండి పొంగి పొర్లుతుంది. ప్రాజెక్టు పైనుంచి గంగమ్మ పరవళ్ళు తొక్కుతూ వన దుర్గామాత ఆలయం ముందున్న నదీపాయల మీదుగా కిందికి ప్రవహిస్తుంది. ప్రాజెక్టు నిండడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏడుపాయల వన దుర్గామాత దర్శనానికి వచ్చిన భక్తులు, పర్యాటకులు ప్రాజెక్టుపై నుంచి గంగమ్మ పొంగి పొర్లుతుండడంతో స్నానాలు చేస్తూ సందడి చేస్తున్నారు.

## ఏరియా హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ

రామకృష్ణాపూర్ – తెలంగాణ పత్రిక



సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ కిరణ్ రాజ్ ఏరియా హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని ఓపీ విభాగాలు క్యాజువాలిటీ ఇతర వైద్య సేవల విభాగాలను పరిశీలించి రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పలు సూచనలు చేశారు. అనంతరం శ్రీ కిరణ్ రాజ్ మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్లో వైద్యులు నర్సింగ్ సిబ్బంది పారామెడికల్ ఇతర సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని అందుకు వారిని అభినందించారు. అదేవిధంగా డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. మధు కుమార్ ఆసుపత్రి పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ సేవల నాణ్యతను మరింత మెరుగుపరుస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల సేవల విషయంలో సింగరేణి సంస్థ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడదని అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలను సంస్థ కల్పిస్తోందని తెలిపారు. ప్రత్యేక వైద్య సేవలు అవసరమైన సమయంలో రోగులను కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేసి అత్యుత్తమ వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఏరియా హాస్పిటల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ తనిఖీలో డిప్యూటీ సూపరింటెండెంట్ (అడ్మిన్) డా. మధు కుమార్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మదార్ సాహెబ్ తదితర వైద్యులు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు అప్రత్యామ్నాయ పంటల సాగు, జల సంరక్షణ చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..

రైతుల ఆదాయాన్ని పెంచడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం విజయవంతంగా 100 ఎపిసోడ్‌లను పూర్తి చేసుకుని ప్రతి మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతోంది అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన వ్యవసాయ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నిపుణుల ద్వారా అవగాహన కల్పిస్తూ వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతోంది అన్నారు. రైతు నేస్తం 100వ ఎపిసోడ్ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , కమిషనర్ అండ్ అగ్రికల్చర్ డైరెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కామారెడ్డి జిల్లా దోమకొండ రైతు వేదికలో వరి ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల సాగుపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది కూడా వర్షపాతం తగ్గే అవకాశం ఉందని శాస్త్రీయ అంచనాలు






సూచిస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు కేవలం వరి పంటపైనే ఆధారపడకుండా తక్కువ నీటితో సాగయ్యే లాభసాటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వరి పంట అధిక నీటి వినియోగంతో కూడుకున్నందున వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు, జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల పెసర్లు, కందులు, మినుములు, నూనెగింజల పంటలు, కూరగాయలు, ఉద్యానవన పంటలు తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా రైతులు మెరుగైన ఆదాయంతో పాటు పంట భద్రతను కూడా పొందవచ్చని పేర్కొన్నారు. జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి గ్రామంలో రైతులు, ప్రజాప్రతినిధులు నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా చేపట్టాలని కోరారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాలను పునరుద్ధరించవచ్చని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండలానికి పంట కుంటల నిర్మాణ లక్ష్యాలు నిర్దేశించామని, రైతులు తమ పొలాల్లో సుమారు 12ఐ12 మీటర్ల విస్తీర్ణంలో పంట కుంటలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఎంపికైన ముగ్గురు ఉత్తమ రైతులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అలాగే ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈఓలు) కూడా శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై ఇతర రైతుల్లో అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించిన రైతులను, కార్యక్రమంలో పాల్గొన్న కవులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## దమ్మపేట ప్రధాన రహదారి పై మట్టి తొలగింపు

దమ్మపేట, జూలై 28, తెలంగాణ పత్రిక





దమ్మపేట ప్రధాన రహదారి పై డివైడర్ కి ఇరువైపులా చేరిన మట్టి వలన రోడ్డు వెంబడి షాపు యజమానులకు అసౌకర్యం కలుగుతున్న పిర్యాదులు మేరకు మంగళవారం డోజర్ తో రోడ్డు పై మట్టిని తొలగించి రోడ్డు ప్రక్కన ఉన్న గుంతలను పూడ్చి, సిమెంట్ రోడ్లకు ర్యాంపులుగా పోయించిన సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, సిబ్బంది మహాదేవ సాయి, పగడాల గోపి, గొల్లపల్లి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## వివాదస్పద భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించిన దమ్మపేట తహశీల్దార్



తెలంగాణ పత్రిక/దమ్మపేట(జూలై 28)

దమ్మపేట మండల కేంద్రంలోని సర్వే నంబర్ 273/1 భూ వివాదానికి సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహశీల్దార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మద్దినేని మురళి రెవెన్యూ సిబ్బందితో కలిసి నేరుగా భూమిని మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. దశాబ్దాలుగా గట్ల సర్వేశ్వరరావు, మళ్ళా కమల, జంగాల వెంకటేశ్వరరావు, గోళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు ఇట్టి భూమిలో సాగు చేస్తున్నామని తహశీల్దార్ కి తెలిపారు. రైతులు తమ వద్ద ఉన్న యాజమాన్య హక్కు రికార్డులను, ఆధారాలను రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రైతులతో మాట్లాడుతూ ఇరువర్గాల రికార్డులను పరిశీలించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి, త్వరలోనే జిల్లా కలెక్టర్‌కు సమగ్ర నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. గ్రామస్తులు చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, సత్యనారాయణ, మళ్ళా చిన్నా, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, కొయ్యల ప్రసాద్, రెవిన్యూ సిబ్బంది, ఆర్. ఐ బిక్షమయ్య, జీ.పి.ఓ కుంజా పాపయ్య తదితరులు భూములను పరిశీలించిన వారిలో ఉన్నారు.

## జనగణన ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లకు వేతనాలు డ్యూటీ సర్టిఫికెట్లు వెంటనే ఇవ్వాలి

-తాసిల్దారు కు ఉపాధ్యాయ సంఘాల వినతి



ఆళ్లపల్లి జూలై 28 (తెలంగాణ పత్రిక)

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 2026 మే నెలలో నిర్వహించిన జనగణన మొదటి దశ సర్వేలో విధులు నిర్వహించిన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు చెల్లించాల్సిన రెమ్యూనరేషన్‌ను వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గారికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు జోగా రాంబాబు, ఇస్లావత్ హాతిరామ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనగణన వంటి జాతీయ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేశారని, అయితే నేటికీ వారికి వేతనాలు అందకపోవడం బాధాకరమని అన్నారు. కేంద్రం నుండి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి, విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికీ రెమ్యూనరేషన్ అందజేయాలని కోరారు. అదేవిధంగా జనగణన విధుల్లో పాల్గొన్న సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లందరికీ డ్యూటీ సర్టిఫికెట్లు వెంటనే మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ నమోదు, యుడైస్ లో వివరాల అప్‌డేట్ కొరకు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు మరియు ఇతర ధ్రువపత్రాల జారీలో ఎలాంటి జాప్యం చేయవద్దని మండల తహసిల్దార్ గారిని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశం కాబట్టి దీనిని ప్రాధాన్యతగా తీసుకోవాలని వారు కోరారు.

# విద్యార్థులకు నోటుపుస్తకాలు వితరణ




మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జులై 28

హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో, మంగళవారం చిన్న శంకరంపేట మండల పరిధిలో ఉన్న జెడ్పీ పాఠశాల ధరిపల్లిలో 25మంది పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు దాత జీ. స్వప్న, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్,విద్యుత్ శాఖ సహకారంతో ఒక్కొక్క విద్యార్థికి 7 నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్నటు వంటి విద్యార్థులకు నోటుపుస్తకాలతో పాటు పార్షిక పరీక్ష ఫీజు, ఎగ్జామ్ కిట్స్ గత రెండు సంవత్సరాలుగా పంపిణీ చేశారు. ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థి తల్లిదండ్రులు తరపున దాత స్వప్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఎవీసీ చైర్మన్ సంతోష, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 28




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన పిట్ల రాములు, వయస్సు 41 సంవత్సరాలు, కులం ఎస్సీ మాల, వృత్తి ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సుమారు నాలుగు నెలల క్రితం మహేంద్ర ఫైనాన్స్, కరీంనగర్ ద్వారా ట్రాక్టర్ గడ్డి కట్టల మిషన్‌ను లోన్‌పై తీసుకున్నాడు ఆశించిన స్థాయిలో పని లభించకపోవడంతో ఇంతవరకు ఒక్క కిస్తీ కూడా చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాడు లోన్ కిస్తీలు చెల్లించలేకపోతే ట్రాక్టర్‌ను ఫైనాన్స్ వారు తీసుకెళ్లిపోతారని ఆందోళన చెందుతూ తాను చనిపోతే ఈ సమస్య ఉండదని గత కొన్ని రోజులుగా కుటుంబ సభ్యులతో చెప్పినట్లు భార్య పిట్ల హైమావతి తెలిపింది ఈ క్రమంలో తేదీ 28-07-2026 ఉదయం సుమారు 07:30 గంటల సమయంలో ఇంటిలోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం మృతుడి సోదరుడు పిట్ల లక్ష్మణ్ ద్వారా వేరే గ్రామానికి వెళ్ళిన వారి భార్యకు తెలియజేయడంతో ఆమె వెంటనే వచ్చి పరిశీలించగా తన భర్త సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తించింది ఆర్థిక ఇబ్బందులు లోన్ కిస్తీలు చెల్లించలేక మనస్తాపానికి గురై తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని, అతని మరణంపై ఎవరి పైనా ఎలాంటి అనుమానం లేదని మృతుడి భార్య తెలిపింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ, వ్యాక్సినేషన్ డ్రైవ్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 28, తెలంగాణ పత్రిక

ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్)లో మంగళవారం కాలేయ వ్యాధులపై అవగాహన కార్యక్రమం, ర్యాలీతో పాటు హెల్త్ కేర్ వర్కర్లకు ప్రత్యేక హెపటైటిస్-బి వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ ఏడాది "Hepatitis: Letµs Break It Down" అనే ఇతివృత్తంతో కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా నోడల్ అధికారి డాక్టర్ వంశీధర్ గౌడ్ మాట్లాడుతూ హెపటైటిస్-బి, సి వంటి కాలేయ వ్యాధులపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రోగులకు నిరంతరం సేవలందించే ఆరోగ్య సిబ్బంది తప్పనిసరిగా హెపటైటిస్-బి టీకా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక వ్యాక్సినేషన్ డ్రైవ్, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నాగేందర్ బాబు, ఆర్ఎంఓ డాక్టర్ సుమన్ మోహన్ రావు, హెచ్‌వోడీ డాక్టర్ నాగన్న, డాక్టర్ వంశీధర్, నర్సింగ్ సూపరింటెండెంట్, వైద్యాధికారులు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులపై ఆరోగ్య శాఖ మంత్రి రాజ నర్సింహా సమీక్షా సమావేశం

- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, జూలై 28 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా వైద్య వ్యవస్థపై తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ నర్సింగ్ పారామెడికల్ కోర్సులపై చర్చించారు. వర్షా కాలంలో వ్యాధులు ప్రబలకుండ ఆసుపత్రులలో మందుల వివరాలు స్టాక్ అందుబాటులో ఉండాలని కొరత ఉంటే తన దృష్టికి తేవాలని అన్నారు. రేడియాలజీ విభాగం ఆసుపత్రికి కొంత దూరంలో ఉన్నందున్న హాస్పిటల్ పరిధిలోకి తీసుకురావాలని కోరడం జరిగిందని నూతనంగా నిర్మిస్తున్న 235 కోట్లతో 450 పడకల ఆసుపత్రి త్వరగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మెడికల్ కాలేజీ హాస్టల్ పనులు 9వ నెల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి నూతన అంబులెన్స విద్యార్థులకు బస్సు మంజూరు చేస్తామని పాత బస్టాండ్ హాస్పిటల్ లో వెల్ నెస్ సెంటర్ కోసం 2 కోట్ల నిధులు మాతా శిశు ఆసుపత్రి ప్రారంభం నాడు ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరగా పాత బస్టాండ్ లో ట్రామా సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా శివరాం ప్రసాద్ డైరెక్టర్ అఫ్ హెల్త్ వివిధ శాఖల అధికారులు మెడికల్ కాలేజీ సూపరిండెంట్ కృష్ణ మూర్తి డాక్టర్ రామకృష్ణ డాక్టర్ సుజాత వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీల్లో సృజనాత్మకత వెలికి తీయాలి - దేవిమానస

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జూలై 29 తెలంగాణ పత్రిక



విద్యార్థినీలకు చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించాలని, వాళ్లలో సృజనాత్మకత వెలికి తీయాలని జిల్లా న్యాయ సేవా సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి పి. దేవిమానస అన్నారు. మంగళవారం ఆమె జిల్లా శిశుగృహాన్ని సందర్శించి అక్కడ పిల్లలకు అందిస్తున్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడారు, విద్య, ఆరోగ్యం, ఆహారం, పరిశుభ్రత, వైద్యం, భద్రత సదుపాయాల గురించి, ఆరా తీశారు. శిశుగృహ నిర్వాహకులతో మాట్లాడిన అనంతరం, పిల్లల సమగ్ర వికాసానికి విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తక పఠనం, చిత్రలేఖనం, సంగీతం వంటి వినోదాత్మకమైన సృజనాత్మక కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక నైపుణ్యాలు పెంపొందేలా అనుకూల వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి చిన్నారికి ప్రేమాభిమానాలతో కూడిన సంరక్షణ అందించడంతో పాటు, వారి హక్కులను పరిరక్షిస్తూ బాలల సంక్షేమానికి సంబంధించిన అన్ని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.

# RBI ఇక మార్కెట్లో కొత్త నోట్లు.. చిన్నగావు తడవవు..

పాలిమర్ నోట్ల ప్రవేశం డిజిటల్ చెల్లింపులపై ఏదైనా ప్రభావం చూపుతుందా లేదా అని చెప్పడం తొందరపాటు అవుతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. ఈ నోట్లు క్రమం తప్పకుండా చలామణిలోకి వచ్చిన తర్వాతే దీనిపై సరైన అంచనా వేయడం సాధ్యమవుతుంది. నగదు, డిజిటల్ చెల్లింపులు ఒకదానికొకటి పూరకంగా ఉంటాయని, భవిష్యత్తులోనూ కలిసి కొనసాగుతాయని కేంద్ర బ్యాంకు విశ్వసిస్తోంది. ప్లాస్టిక్‌ను పోలి ఉండే పాలిమర్ కరెన్సీ నోట్లు త్వరలో భారతదేశంలో చలామణిలోకి రావచ్చు. క్షేత్రస్థాయి ప్రయోగాల కోసం రూ.10, రూ.20 డినామినేషన్లలో 10 కోట్ల పాలిమర్ కరెన్సీ నోట్లను జారీ చేయాలన్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. భారతదేశంలో పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే దిశగా ఇది మొదటి ప్రధాన అడుగుగా పరిగణించవచ్చు లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్‌బిఐ ప్రారంభంలో ఈ నోట్లను పరిమిత స్థాయిలో జారీ చేస్తుందని తెలిపారు. భారతదేశంలోని విభిన్న వాతావరణ, వినియోగ పరిస్థితులలో వాటి మన్నికను, వినియోగాన్ని పరీక్షించడమే ఈ ప్రయోగం ఉద్దేశ్యం. ఈ ప్రయోగం విజయవంతమైతేనే, వాటిని భారీస్థాయిలో జారీ చేసే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటారు.

**పాలిమర్ నోట్లు ఎందుకు ప్రత్యేకమైనవి?**

సాధారణ కాగితపు నోట్ల కంటే పాలిమర్ నోట్లు బలంగా, ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని ఆర్‌బిఐ భావిస్తోంది. అవి అంత సులభంగా చిరగవు, అలాగే నీరు, మురికి పట్టవు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పాలిమర్ నోట్లు ఇప్పటికే వాడుకలో ఉన్నాయి. సాంప్రదాయ నోట్ల కంటే వీటి మన్నిక ఎక్కువగా ఉన్నట్లు గుర్తించింది ఆర్బీఐ. అందువల్ల నగదు ఇప్పటికీ విస్తృతంగా వాడుకలో ఉన్న భారతదేశం వంటి దేశాలలో ఈ నోట్లు మరింత ప్రభావవంతంగా నిరూపించుకోగలవు.కాగితపు నోట్లను నిలిపివేస్తారా?

ప్రభుత్వం ఈ విషయంపై ఉన్న ఆందోళనలను తోసిపుచ్చింది. ప్రస్తుతానికి కాగితపు కరెన్సీని నిలిపివేసే ప్రతిపాదన ఏదీ లేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి స్పష్టంగా తెలిపారు. ప్రస్తుతం ఉన్న కాగితపు కరెన్సీతో పాటు పాలిమర్ నోట్లు కూడా చలామణిలో కొనసాగుతాయి. దీని అర్థం ప్రజలు తమ వద్ద ఉన్న కాగితపు కరెన్సీని మార్చుకోవాల్సిన అవసరం ఉండదు.

**డిజిటల్ చెల్లింపులపై తక్షణ ప్రభావం ఉండదు:**

పాలిమర్ నోట్ల ప్రవేశం డిజిటల్ చెల్లింపులపై ఏదైనా ప్రభావం చూపుతుందా లేదా అని చెప్పడం తొందరపాటు అవుతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. ఈ నోట్లు క్రమం తప్పకుండా చలామణిలోకి వచ్చిన తర్వాతే దీనిపై సరైన అంచనా వేయడం సాధ్యమవుతుంది. నగదు, డిజిటల్ చెల్లింపులు ఒకదానికొకటి పూరకంగా ఉంటాయని, భవిష్యత్తులోనూ కలిసి కొనసాగుతాయని కేంద్ర బ్యాంకు విశ్వసిస్తోంది.

# హైడ్రాపై వెనుకంజ వేసే ప్రసక్తే లేదు..

తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, నాలాల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా విషయంలో వెనుకంజ వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. హైకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించిన తర్వాత తదుపరి కార్యాచరణపై స్పందిస్తామని తెలిపారుద. హైడ్రా విషయంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కబ్జాదారులు కోర్టును తప్పుదారి పట్టించారని.. సోమేష్ కుమార్‌పై గతంలో 400 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నాయంటూ వ్యాఖ్యానించారు. గతంలో కోర్టు ధిక్కరణపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఏ అధికారిని ఎక్కడ ఉంచాలనేది ప్రభుత్వ ఇష్టం.. హైడ్రా పనితీరుపై దేశ వ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా (న్ణ=ూూా) వ్యవస్థపై ఎలాంటి వెనుకంజ వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. హైడ్రా పనితీరుపై వస్తున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండించిన ఆయన, ఆక్రమణలు ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెచ్చిన సంస్కరణల్లో హైడ్రా ఒకటి అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పేద, ధనిక అనే తేడా లేకుండా చెరువులు, పార్కులు, నాలాలను ఆక్రమించిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. గండిపేట, బతుకమ్మ కుంటలు, ఎన్ కన్వెన్షన్ వంటి ఉదాహరణలను ప్రస్తావిస్తూ బడా బాబులే ఆక్రమణలకు పాల్పడ్డారని విమర్శించారు. డబ్బులు వెచ్చించి సోషల్ మీడియాలో హైడ్రాపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దొంగలు, కబ్జాదారులు, బీఆర్ఎస్ నేతలు మాత్రమే హైడ్రాను తొలగించాలని కోరుతున్నారని ఆరోపించారు.

**హైకోర్టు తీర్పు సమీక్షిస్తా..**

హైడ్రా కార్యాచరణపై ప్రభుత్వానికి స్పష్టత ఉందని.. హైకోర్టు ఆర్డర్స్ పరిశీలించిన తర్వాత మళ్లీ స్పందిస్తానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైడ్రా పై హైకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించి, తదుపరి కార్యాచరణను రూపొందిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఏ ఉద్యోగిని ఎక్కడ నియమించాలనేది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ విచక్షణాధికారమని తెలిపారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సీఎం కీలక ప్రకటన**

రాష్ట్రంలోని విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇకపై ఏ సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆ సంవత్సరమే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దీనికోసం ఏడాదికి రూ. 2,200 కోట్లు కేటాయించి, నేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలోనే రూ. 8 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని విమర్శించారు. ఫీజు రీ ఎంబర్స్ మెంట్ గురించి ప్రశ్నిస్తున్న ఆర్ కృష్ణయ్య, రామ చంద్రరావు మొదట ఏపీలో పెండింగ్ లో ఉన్న పదివేల కోట్ల బకాయిల గురించి ప్రశ్నించాలని..అక్కడ ఎన్డీఏ ప్రభుత్వం ఫీజు రీ ఎంబర్స్ మెంట్ చేసి అప్పుడు తెలంగాణలో ప్రశ్నించాలన్నారు.. రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణలో ఇకపై పేపర్ లీకులు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# నేరెళ్ల బాధితులకు క్షమాపణ చెప్పిన 'తెలంగాణ రక్షణ సేన' అధినేత్రి కవిత

రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటన బాధితుడు గంధం గోపాల్ అకాల మరణం పట్ల 'తెలంగాణ రక్షణ సేన' అధినేత్రి కవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పోలీసుల దాడి ఘటనపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆనాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కుటుంబంలో తా నొకరిగా ఉన్నందుకు సిగ్గుతో తలవంచుకుంటున్నానని, నేరెళ్ల బాధితులు తన్ను క్షమించాలని బహిరంగంగా వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసులు అంటే ప్రజలను భయపెట్టే వ్యవస్థ కాదు. రాజ్యాంగం, చట్ట పరిధిలోనే ఎవరైనా పనిచేయాలి. అమాయక ప్రజలను ఆసుపత్రి పాలయ్యేలా కొట్టే అధికారం చట్టం ఎవరికీ ఇవ్వలేదు అని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన నేరస్థులకు శిక్ష పడే వరకు తాము విశ్రమించబోమని స్పష్టం చేశారు. తెలంగాణ రక్షణ సేన వేదికగా నేరెళ్ల బాధితుల హక్కుల కోసం నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని, ఈ దమనకాండపై కచ్చితంగా కేంద్రం నుంచి నివేదికలు తెప్పించి న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు.

**హామీలను గాలికి వదిలేశారు**

ఎన్నికల సమయంలో నేరెళ్ల బాధితులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత గాలికి వదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్‌లపై ఆమె తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. స్థానిక శాసనసభ్యులు బాధిత కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మృతి చెందిన గోపాల్ కుటుంబంతో పాటు ఇతర బాధిత కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఆర్థిక సాయం ప్రకటించాలని గట్టిగా డిమాండ్ చేశారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు ఢిల్లీ స్థాయి వరకు పోరాడి తీరతామని కవిత పిలుపునిచ్చారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143